Regd No. N. 45 / M. 3813

ఒక అణా

102984

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ర ఫాల్గుణ బ॥ ౧౫ (౨౭-౬-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౨౯

★ సోమాలిలాండు బ్రిటిషు వశంలో చేరుట ★

★ టర్కీ—రష్యాల పరస్పర అభయ వచనాలు ★

యుగోస్లావియా జర్మనీతో చేరినది

యుగోస్లావియాకు బ్రిటను హెచ్చరిక

యుగోస్లావియా ప్రధాననగరంలో జర్మను సేనలు

యుగోస్లావియా మంత్రివర్గమందు ఆరు పార్టీలవారు చేరియున్నారు. వారిలో రైతుల పార్టీవారగు మాచెక్ గారు (వీరు ఉపప్రధానికూడ అయియున్నారు) మాత్రమే జర్మనుయుద్ధ సామగ్రిని యుగోస్లావియాగుండా పోనియవలెననియు, యుగోస్లావియాలో జర్మనీ,ఇటలీ, జపానులకు వ్యతిరేక ప్రచారము జరుగరాదని గు— జర్మనీచేసిన క్రొత్తసూచనలకు యుగోస్లావియా అంగీకరించవలెననుచున్నారు. తక్కిన పార్టీలవారు అంగీకరించరాదనిఅనుచున్నారు. ఇదిఒకవార్త. వచ్చినవార్తలలో మరొకదానిప్రకారం మంత్రివర్గంలో మొత్తంకినుదు జర్మనీక్రొత్త సూచనలకు యుగోస్లావియా ఆమోదించవలెననువారలైయున్నారు, ముగ్గురుకూడదనువారలు, నల్గురికాటుఅటుకూడ మాట్లాడకతటస్థులైయున్నారు. అయితే మంత్రులసంఖ్యను॥ల్లిమాచి అధికసంఖ్యాకుల జర్మనీసూచన నామోదించువారగుటచేత నామోదించని ముగ్గురుప్రతికూలమంత్రులు మార్చి౨౦వతేది రాత్రి మంత్రివర్గసమావేశానంతరము ప్రధానితోను, ఉపప్రధానితోను సంభాషించి రాజీనామా నిచ్చినమంత్రుల స్థానంలోకిరమ్మని ఇరువదిముప్పదిమంది సభ్యులనుఅడిగిరి. కాని యింతవరకు ఎవరునుఅంగీకరించలేదు. ఇందువల్ల ముగ్గురుమంత్రుల స్థానములు ఖాళీగా యుండుటవల్ల పరిస్థితిసంక్లిష్టమైయున్నది.

మార్చి౨౩వతేదిన రిజెంట్ పాల్ గారితో అంతర్జాతీయ న్యాయ శాస్త్ర వేత్తయు, పొళ్కామ వ్యవహారపరిజ్ఞానియునగు ప్రొఫెసర్ కోవనోవిచ్ మున్నగువారలతోకూడ సంభాషించి యుగోస్లా యా జర్మనీ, ఇటలీలపక్షానచేరుట ఉపద్రవముగనుక, తటస్థముగానే ఉండవలెనని చెప్పిరట. మార్చి౨౧వతేదిన సాయంకాలము యుగోస్లావియాలోని బ్రిటిషు రాయబారియగు సర్ రోనాల్డుకాంబెల్ గారును, అమెరికా రాయబారియగు ఆర్థర్ బి. లేన్ గారును యుగోస్లావియా ప్రభుత్వవ్యవహారధోరణిగూర్చి రిజెంటు పాల్ గారితో సంభాషించిరట. యుగోస్లావియాలోని రష్యాప్రభుత్వపు రాయబారి ఇటీవల రష్యాకుపోయి అక్కడ తమ ప్రభుత్వముతో ఏమోసంభాషించి మరలయుగోస్లావియాకువచ్చి మార్చి ౨౨ వతేదిన యుగోస్లావియా విదేశాంగమంత్రిగారితో సంభాషించిరి. వీరలేమిచెప్పుచున్నారో తెలియదు. గ్రీకుదేశపురాయబారి ఇదేరోజు విదేశాంగ మంత్రితో సంభాషించిరి.

ఇక యుగోస్లావియాప్రజల అభిప్రాయము గురించి వచ్చేవార్తలుప్రజలలో కొద్దిమందిమాత్రమే [illegible] నియులనువారు, మిగతావారందరును జర్మనీకి యుగోస్లావియా ఏమాత్రముగాని లొంగకూడదనికట్టిఅభిప్రాయముతోనున్నారని తెల్పుచున్నది. యుగోస్లావియా ప్రధాననగరమగు బెల్గ్రేడులో మార్చి ౨౨ వతేదిన జర్మనుప్రభుత్వపు రాయబారికార్యాలయంఎదుట యుగోస్లావియాప్రజలు చాలమందిజర్మనీతో తమదేశము చేరకూడదని ఘోషపెట్టుచు గోలచేసిరట. యుగోస్లావియా ప్రభుత్వపు సైనికాధికారులుముగ్గురు తమఉద్యోగచిహ్నములను ఖడ్గములను ప్రభుత్వమునకిచ్చివేసి, తమఉద్యోగాలనువదలి గ్రీసుదేశానికిపోయిరి

నిజకవార్తవచ్చినది. యుగోస్లావియా ప్రభుత్వం జర్మనీకి ఎదురుతిరిగి పోరాడుటలేదని కొందరవల్ల తీర్మానించి తాము ప్రభుత్వానికి పంపుకొన్న లేఖలో తెలిపిరట. కొందరుయుగోస్లావియా సైనికాధికారులు యుగోస్లావియానుండి తీసికొనిపోయి బ్రిటిషుమిత్రమండలివారికిచ్చివేసిరి యుగోస్లావియా రిజర్వు సైనికాధికారులసమితివారు జర్మనీతోయుగోస్లావియా చేరదలచినందుకు ఆక్షేపించుచు తమపతకాలు తమవద్దనుచేసికొని, అసంగతిని రిజెంటుపాల్ గారికిని, ప్రధానమంత్రికిని తెలియజేయుచు యుగోస్లావియా స్వాతంత్ర్యమునకై తమప్రాణాలర్పించిపోరాడెదమని లేఖలో తెలియబరచిరి. ఈసంఘమువారు మార్చి ౨౨ వతేది సమావేశమై యుగోస్లావియాగౌరవ, స్వాతంత్ర్యాలకు భంగకరమైనఒడంబడికను జర్మనీతో చేసికొనరాదని తీర్మానము నామోదించి ఆతీర్మానపుప్రతిని ప్రధానిగారికిపంపిరి ఇంతప్రతికూలాభిప్రాయమునుదిక్కరించి ప్రభుత్వమువారు జర్మనీపక్షాన చేరుదురాయని ఈవార్త లుపంపినవారు ప్రశ్నించుచున్నారు.

గతసంచికలో హంగరీ విదేశాంగమంత్రి యగు [illegible] గారితో జర్మనీవిదేశాంగమంత్రియగు రిబ్బెన్ ట్రాప్ గారి సమక్షంలో ౧౪ గంటలసేపు మాట్లాడినట్లుచూచియుంటిరి. ఈసంభాషణల అంతరార్థం జర్మనీ యుగోస్లావియాను తనకులొంగునట్లు ప్రోద్బలపరచే పనిపెట్టుచున్నదనియేనని కొందరనుచున్నారు.

యుగోస్లావియా ఇప్పుడు ధైర్యముచూపి, జర్మనీకి బెదరక వర్తించుచుచో బాల్కను ప్రాంతములో జర్మనీఎత్తులు విఫలములగునని టర్కీ పత్రిక లుఘోషించుచున్నవి. సైప్రస్ లో టర్కీ—విదేశాంగమంత్రితో బ్రిటిషు విదేశాంగమంత్రి సారజోగ్లు గారు సంభాషించిరి ఈడెన్ గారు గ్రీసుకు బ్రిటను చేయుసహాయమునువివరించి టర్కీ చేయవలసిన సహాయమును వివరించి రనుచున్నారు. ఇట్లుండ టర్కీ—రష్యావారు క్రొత్తగా ఒక అభయమిచ్చినట్లు తెలియుచున్నది ఏ రాజ్యముతో గాని టర్కీ సామరస్యము చెడిపోయినచో, రష్యా టర్కీని సంకట్లోపడేయి [illegible] చిక్కులపాలుచేయదని ఈఅభయవచనము టర్కీ రష్యాలు ఒకరిదేశంపై ఒకరు యుద్ధం [illegible] ఇదివరలో [illegible] ఒడంబడిక [illegible] ఈ [illegible] వచ్చినందువల్ల టర్కీ [illegible] రష్యానుండి ఎట్టిభయము గాని ఇక ఉండదని టర్కీ ప్రజలు తలచుచున్నారు. టర్కీ ముఖ్యపట్టణమగు అంకోరాలో యుగోస్లావియా రాయబారి మార్చి ౨౨వతేదిన టర్కీ విదేశాంగమంత్రితో సంభాషించిరి ౨౧వ తేదిరాత్రి రష్యాలోని టర్కీ—రాయబారి రష్యా విదేశాంగమంత్రితో సంభాషించెను.

ఈజిప్టు ముఖ్యపట్టణమగు కైరోలో ఈడెన్ గారు ఇరాక్ విదేశాంగమంత్రితో సంభాషించిరి. [illegible] ఇరాకు దేశాలుపరస్పర సహాకారభావంతో వర్తించుట అవసరమని తెల్పిరి ఇరాకు తటస్థముగానుండునని ఇరాకు విదేశాంగ [illegible]

టర్కీ తనస్వాతంత్ర్యము రక్షించుకొనుటకై యుద్ధములోదిగవలసిన అవసరమేర్పడినచో

రష్యావారుతటస్థంగానుండగలరని రష్యాప్రభుత్వమువారు ఒక అభయవచనపత్రమును టర్కీ—కిపంపిరి. టర్కీ—ప్రభుత్వమువారు ఇదేవిధంగారష్యా తనస్వాతంత్ర్య రక్షణకై యుద్ధములోదిగవలసిన అవసరమేర్పడినచో టర్కీ—తటస్థముగానుండగలమని తెలిపిరి. ఈరెండువిషయములనుగూర్చిన ప్రకటనలు ప్రకటితములైనవి.

టర్కీ—ప్రభుత్వము ఈసంవత్సరం సైనికవ్యయమునకై పెట్టుబడిచేసిన మదింపుమొత్తముగాక మరి౩౦కోట్లపౌనులు కావలెననిశాసనసభయగు నేషనల్ అసెంబ్లీలో మార్చి౨౧వ తేదిన ప్రతిపాదించిరి, ఇందువల్ల మొత్తము సైనికవ్యయము [illegible] పౌనులగును.

కడపటి వార్త

జర్మనుసేనలు అనేకములు స్ట్రూమా ప్రాంతముగుండా గ్రీసుసరిహద్దువైపు అతివేగంగాపోవుచున్నవి.

యుగోస్లావియా మంత్రివర్గంలో ముగ్గురుమంత్రుల రాజీనామాచే ఏర్పడిన ఖాళీలుభర్తీచేయబడినట్లు ఇవుడే తెలిసినది.

చెస్టేసులో బ్రిటిషురాయబారి యుగోస్లావియా ప్రభుత్వమునకు అందజేసిన ఒకతుది హెచ్చరికలో బ్రిటిషువైఖరిని తెలిపి యుగోస్లావ్ప్రజల అభిప్రాయమును ధిక్కరించియుగోస్లావియాప్రభుత్వచరిత్రనుఅప్రతిష్టపాలుచేయవలదనికోరబడినది.

యుగోస్లావియా ప్రధాన మంత్రియు విదేశాంగమంత్రియు మార్చి౨౪వ తేదిన వియన్నాకుపోగలరనియు, జర్మనీతో ఒడంబడికపై అక్కడమార్చి౨౫వ తేదిమధ్యాహ్నము సంతకములనుచేయుగలరనియు తెలిసినది.

కాంగ్రెసుసత్యాగ్రహులను వదలుడు

బ్రిటనుకు అమెరికావారి విజ్ఞప్తి

భారతదేశసమస్య బ్రిటిషుమాటలకు పరీక్షవంటిది.

౧౯౪౦ డిసంబరు ౧౫ వ తేదిన అమెరికాసంయుక్తరాజ్యమందలి న్యూయార్క్—పట్టణంలో "న్యూహిష్టరీసొసైటీ" వారు ఇదివరలో ఎన్నడును జరిగియుండనట్టి సభనొకదానినేర్పాటుచేసిరి. ఈసొసైటీవారు న్యూయార్క్—పట్టణంలో ఉండే బ్రిటనుమిత్రులగు అమెరికనులనుకొందరిని సభ కేర్పరచి జవహర్లాలునెహ్రూ భారతీయనాయకులను ఖైదులలోనుంచినందుకు ఆగ్రహమును వెల్లడించు తీర్మానమునుగూర్చి చర్చలు జరిపిరి.

"అమెరికాసభానాయకుడు మీరెవరు, వారితోడి భారతీయులను [illegible] ఆక్షేపించుచున్నారు—ఇంగ్లాండుస్వాతంత్ర్యముపేరుతో వారిని విడుదలచేయుచున్నారు" అనుఅంతిసందేశమును న్యూహిష్టరీసొసైటీ అధ్యక్షుడగు జాలీచాన్లర్ గారు బ్రిటిషుప్రధానియగు చర్చిల్ గారికిపంపిరి.

తీర్మానములు

గాంధీమహాత్ముని నాయకత్వమున భారతదేశము సృష్టించిన దౌర్జన్యరహితప్రతిఘటన స్వాతంత్ర్యమునకును, ప్రజాస్వామికవ్యవస్థకును, గొప్పతనమునిచ్చుట చాలవిలువగలదనియు, బ్రిటిషువారుగాని, ఫ్రెంచివారుగాని జర్మనులుగాని, జపానువారుగాని ఏర్పరచిన సామ్రాజ్యపద్ధతికిలోనైన సామంతదేశప్రజలకు స్వాతంత్ర్య ప్రజాస్వామికవ్యవస్థల నిరాకరణకొట్టి ఆపద్ధతితప్పుఅనియు, భారతదేశానికిగల స్వపరిపాలనహక్కు తొలగించరానిదనియు, అహక్కు—ను భారతదేశానికిచ్చుట బ్రిటిషుప్రజల ఉదారసంప్రదాయములకు స్వాతంత్ర్యానుభవమునకును కర్తవ్యమనియు తీర్మానములు ఆమోదించబడినవి—ఇందుకు స్వాతంత్ర్యముకొఱకును, ప్రజాస్వామిక వ్యవస్థాపనకును దౌర్జన్యరహిత సమరముచేయుచున్న భారతీయులయెడల తమకుసద్భావమున్నదనిచెప్పుటకు నిదర్శనంగా బ్రిటిషుప్రభుత్వమువారు పండితజవహర్లాలునెహ్రూగారిని, ఇతరనాయకులను వదలిపెట్టవలెనని బ్రిటిషుప్రజలు కోరవలెనని ఒకతీర్మానముచేయబడినది.

ఈ సభకు అధ్యక్షతవహించిన డాక్టరు జాన్ హైన్స్ హోమ్సుగారు గాంధిమహాత్మునిమిత్రుడు. భారతదేశస్వాతంత్ర్యకాంక్ష,బానిసత్వంలో ఉండే ప్రతిదేశమునకుకూడ స్వాతంత్ర్యముకోరువాడు ప్రారంభమున వీరుఉపన్యసించుచు ఈభూలోకంలో ౧/౫ వ వంతుజనులగు భారతీయులసమస్యఎంతముఖ్యమైనదో యోచించవలెననిరి. తర్వాత న్యూహిష్టరీసొసైటీయొక్క డైరెక్టరుఅగు విల్ గ్రాఅహమ్మదుషా, డాక్టర్ హరిదాస్ టి. ముజుందార్, డాక్టర్ అనుప్ సింగుగార్లు ఉపన్యసించిరి. రెవరెండు ఏ—జె—ముస్టీగారు ఉపన్యసించుచు అమెరికాలోను ఇతరదేశాలలోనుఉండే [illegible] భారతదేశంలో గాంధి మహాత్ముని [illegible] గను గమనించవలెనని చెప్పిరి. రెవరెండు ఇలియాట్ గారు "ప్రజాస్వామికాభిమానము, స్వాతంత్ర్యాభిమానముఅని బ్రిటిషువారుచెప్పే మాటలు భారతదేశవిషయంలో పరీక్షకులోనగలవా" యని ప్రశ్నించగానే సభవారందరును బలే ప్రశ్నయని మెచ్చిరి.

రెవరెండు [illegible] హోమ్సుగారు అమెరికామదరాసునుండి పండిత జవహర్ లాలునెహ్రూగారు తమకు [illegible] పోయియుండినసమయంలో ఇచ్చినట్టిసందేశమునుచదివివినిపించిరి. ఆసందేశములో అమెరికాప్రజాస్వామిక రాజ్యాలన్నిటిలో గొప్పదనియు, ప్రపంచపురోభాగ్యమైన [illegible] శక్తులన్నియుఅమెరికాపై యున్నవనియు, కొంతఅమెరికావారు ౩౫కోట్ల భారతీయులను, రంగూనులో [illegible] తెలుపబడినది

[illegible] బ్రిటిషుకాన్సులర్ [illegible] చేయబడినవి.

ఒకేటికెట్టుతో రెండాటలు !!

కగుర్పాటు గల్గించు సౌందర్య చిత్రము

యిట్టిదింతవరకెవ్వరును ప్రదర్శించని నూతనచిత్రము

తారాశశాంక్

(తెలుగు)

తారలు:—

పుష్పవల్లి, సూరిబాబు

రామకృష్ణశాస్త్రి, పారుపల్లి సుబ్బారావు

రెండో చిత్రము

గజేంద్ర మోక్షం

(తెలుగు)

తెలుగు ప్రజలందరకు

కనులపండువు— ఈసమయమును

పోగొట్టుకోకరు

సంవత్సరాది కానుక

తారాశశాంక్

డైరక్టర్ [illegible] ప్రకాష్

ప్రారంభం 27 మార్చి 1941

గురువారం

ఇందర్ టాకీస్, సికింద్రాబాదు.

ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్" [illegible] పోగొట్టుకొనుట ఆకలిని తిరిగి సంపాదించుడు.

ENO'S FRUIT SALT

అరేబియాలో హిందువులు

(రఘునాథ్ భయంకరాచార్యగారు)

అరేబియాదేశమందంతటను ఒకప్పుడుపూర్తిగా హిందువులేనివసించుస్థానముగా యుండెను. ఈరోజులలోనీమందిరము పైతే "మక్కా-షరీఫు" అనుపేరుతోపిలుచుచున్నారో అప్పుడు "శంకర్ మహేశ్వర్" అనిపిలుచుచుండిరి. నేటికిన్నిశతాబ్దములకుపూర్వము ఇస్లామ్‌మతము బయల్దేరినపుడు "కురువంశజాలు" క్షత్రియ రాజపుత్రులుగా నేయున్నవారు మహమ్మదీయులుగా పొనర్పబడి నేడుహిందూదేశస్థులకు ఆశ్చర్యమేలగలుగునని గా అంచరనువిగ్రహాన్ని భవలే. ఆరేబియాను ఆనేకశతాబ్దములక్రింద నే పరిగణనచేయబడినప్పటికి నేడుధర్మాంధతచేత మహమ్మదీయధర్మమును నమ్మువారున్నారు. ఈఅల్పహిందూసాంప్రదాయకులగురించి శ్రీ పి-పి-కుక దేఅనువారు "కేసరీ" అనుసమాచారపత్రికయందు ప్రకటనచేసియున్నారు. అందలి సారాంశమిచ్చుట తెల్పుచున్నాను.

అరేబియాయందలి హిందూసాంప్రదాయకులు పెందటసగము స్వాతంత్ర్యమునుమాత్రమే గలిగి టర్కీ-శాసనాధికారమునయుండిరి.

సం॥ ౧౯౧౪-౧౮యందు జరిగినప్రపంచమహాయుద్ధముతర్వాత ఫ్రాంసుదేశశాసకులైన యేటుదేశస్థులకులోబడిరి. ఈహిందూసాంప్రదాయకులు అరబ్బీనిమాట్లాడుచు దుర్జాలని పిలువబడుచుండిరి. దీనిఅర్థమేమనగా "దుర్జాయొక్క-జనులు దేశీల్ దలబరుడిఅని అరబ్బులనుచుండిరి. వారంతావలసగాపోయిరి. అందుకొందరుశిఖకలవారున్ను, కొందరుశిఖలేకయున్నవారున్నారు. వారు శివుని,మరియు గణపతినిపూజించుచున్నారు. వారిమందిరములన్నియు హిందూమందిరములమాదిరిగానేయున్నవి, వారిపూజారులు మందిరములందుహారతియిచ్చెదరు, ఆసమయమున చక్కమున్నగు కరతాళధ్వనులుచేయుదురు. మిఠాయివగైరాపదార్థముల నైవేద్యముంచెదరు. తర్వాతదానిని భక్తులకిచ్చెదరు. వారిగ్రంథములన్నియు అరబ్బీభాషయందు కవితారూపమున వర్ణింపబడినవి, స్త్రీపురుషులెల్లరుయుద్ధప్రియులు అరేబియాయందలి మహమ్మదీయులు ఎన్నోమార్లు ఆహిందూసాంప్రదాయకులను తరుమగొట్టుటకుప్రయత్నించిరిగాని హిందువులు మహమ్మదీయులనుపూర్తిగా ఓడించిరి. అరేబియాయందలి హిందూస్త్రీపురుషులు పర్దాలువాడుకొనరుకాని అచ్చటిమహమ్మదీయస్త్రీలు పర్దాలువాడెదరు. ఏలయన ఏమహమ్మదీయస్త్రీఅయితేవుండునో ఆపె

భారతదేశానికి ఫాదిరీల ఆగమనము

(రఘునాద్ భయంకరాచార్యగారు)

క్రీ॥శ॥ ౧౬౪౬ సం లో రోబర్టునోబలీఅనునతడు ఇటలీనుండిమద్రాసుకువచ్చెను. అతనుతనకద్ద అసలైనవేదమున్నదని ప్రచారముగావించెను. దానిపేరు "(Azahar)" వేదము. అతడు భారతదేశమునకు వచ్చినపిమ్మటనే సంస్కృతమునుచదివెను. శైవమతమవలంబించెను. శిఖను కత్తిరించుకొని తిలకమునుధరించెను. యజ్ఞోపవీతము వేసికొనెను. (...)

ను కఠోరశిక్షచేసెదరు, భారతదేశమునుండిహిందువులు యాత్రార్థమై వెళ్ళినచో మిక్కిలిగౌరవపర్చి స్వాగతమిచ్చెదరు. అంతేగాక వారుప్రారంభమునుండి హిందువులిచ్చట నివసించిరనియు "హాబులజీజ్" అనుయుద్ధముతర్వాత యిచ్చటకు వచ్చితిమనియు తెల్పెదరు, అరేబియాయందలి ఈకొద్దిపాటిహిందువులు ఇన్నిశతాబ్దములవరకు తమఆస్తిని, తమధర్మమును, వృత్తులనుకాపాడుకొనియుండుట మిక్కిలి ఆశ్చర్యకరమైనవిషయము.

యుంచుకొనెను. తిలకమునుధరించెను. స్వదేశీయవస్త్రములేధరించెను. "తత్త్వబోధస్వామి" యనుపేరుతో నేనుఇటలీనుండి వేదమును తెచ్చితినని ప్రచారముసాగించెను. ఈ "అజహర్" వేదము కేవలము బైబిలుయొక్క-అనువాదము చేయబడినది కొన్నిమాత్రము ఉపనిషత్తులున్ను, వేదమంత్రములున్నయున్నవి, ఈ ఫాదరీమహాశయుడు ౧౭, ౧౮ సం-లు మద్రాసుప్రాంతమందు మధురయందు నివాసమేర్పరచుకొనెను. అతడొకగొప్పయజ్ఞమునుగావించెను అందు ౪౦౦ బ్రాహ్మణులు ప్రీతిభోజనముగావించిరి. భోజనములైనపిదప వాతమంట్లుబొట్టువేసి మతిని వేసి నేను క్రైస్తవుడను, మీరుకూడా క్రైస్తవులైరని తెల్పెను,

బ్రాహ్మణపండితులకద్ద ఈప్రశ్నవచ్చినప్పుడు ఆఫాదరీమహాశయునిశిష్యులను తమయందుకలుపుకొనుటకిచ్చగించలేదు. అంతేగాక "మీరంతాక్రైస్తవులయిరి, బ్రాహ్మణసమాజములో చేరరాదని నిర్బంధించిరి అందొకబ్రాహ్మణునితో పముతో "నోబిలీ" గారిని అంధునిగావించిరి. అతడాబాధతో ౧౬౫౧ లో మరణించెను. అతని అజహరువేదము నేటికిని పారిస్‌యందు ఒకగొప్ప పుస్తకభాండాగారమునయున్నది. ఇంకా మేక్సుమ్యుల్లర్ రచించిన "(Science of languages)" 'Indian Memoirs' అను గ్రంథములు చూచిన మీాకే ఇట్టివి తెలియగలవు.

శ్రీ విరివెండి వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవము

ఈదేవాలయము ప్రాచీనసుప్రసిద్ధదేవాలయములలోనొక్కటియని దీనికట్టడములు చూచినవారికివిశదమగుటకు సందియములేదు. ఆలయపుగోడలు బీటలువారిఒకభాగము దక్షిణముగాత్రొక్కబడినది. ప్రాకారము రాతికట్టడమైనను చాలభాగముపడిపోయినది. ఇయ్యదిగోదావరినదికి పశ్చిమతీరంబున పాల్వంచతాలో "విరివెండి" యగ్రహారమున నొకగుట్టపైనున్నది. గుట్టమీాదినుండి సరాసరి గౌతమీనదిలోనికిమెట్లు పూర్వముకట్టబడినవిఉన్నవి గాని అక్కడక్కడచెడిపోయినవి. దీనికినిజాంసర్కారువారు నెలగికినిమిదిమూసాయీలు అర్చకవేతనముగా నొసంగుచున్నారు. ఈదేవుని పూజించి తీర్థప్రసాదములు భక్తితోసేవించినవారికి సకలకార్య దిగ్విజయమును సత్సంతానప్రాప్తియుకలుగునని భక్తులవ్యాదయములలో చాలక్రిందటననే నాటబడియున్న యభిప్రాయము పరంపరగా వచ్చుచున్నది,

ఈయాలయాభిముఖముగా గుట్టపైననే ఆగ్నేయదిశయందు శక్తివిగ్రహమొకటికలదు. ఈశక్తికిగూడ నినిపరలో ఆలయమునుండినట్లును అయ్యది శిథిలమైనట్లును అచ్చటగల చిహ్నములనుబట్టి స్పష్టముగాచెప్పవచ్చును, ఈశక్తియందధికమహాత్మ్యముకలదనియు నీమెనుపూజించి యావిగ్రహమును ఆలింగనముచేసికొనిన స్త్రీలకు భూతప్రేతపిశాచాది సకలగ్రహబాధలు శాంతించుననియు బ్రాహ్మణాది నాలుగువర్ణములవారు నిరభ్యంతరము నీ గ్రహమును స్పృశింపవచ్చుననియు వాడుక-అట్లొనర్చు భక్తులనుగూడ మనము చూడగలము,

ఇటీవల మ.రా.రా.శ్రీ. పామీాదవీరభద్రరావుపంతులుగారి యధ్యక్షతక్రింద శ్రీమాన్ అనూరి మరింగంటిరామానుజాచార్యులు బ్రహ్మశ్రీ మల్లాదివేంకటసుబ్బయ్య గార్ల కార్యదర్శి కార్యనిర్వాహకత్వముతో నేకీభవించిన కొందరుభక్తులు వివిధగ్రామాలవారుసకలశ్రీ "శ్రీవేణుగోపాలభక్తసమాజము" పేరిట నేర్పడి శ్రీస్వామివారికి నిత్యధూపదీపనైవేద్యములకును, ఇతరఉత్సవములు కొనసాగుటకు "పడిబియ్యపు" చందాలను ఇతరవిరాళములను ఏర్పాటుచేసి కొంతవరకభివృద్ధిలోనికి తీసుకొనివచ్చుటకై తగుప్రయత్నములుసలుపుచున్నారు. ఈస్వామియందుభక్తిగలవారీప్రాంతంలో పలుపల్లెలయందున్నారుగానవీరికృషి ఫలించవచ్చును,

కొలదిరోజులక్రిందటనే యీ ప్రాంతమునకు చారిత్రకచిహ్నములను దర్శించుటకై దయచేసిటాస్కరుమహాశయునకులు. వారివెంటవచ్చిన హేమంద్రాఫ్‌దొరవారికిని యీ ప్రాచీనాలయము, దీనిశిథిలావస్థను ప్రాంతీయులుచూచియుండవలసినదిగాని అట్లు జరుగలేదు గానముందైనను ఆటేలిపు కాశములభించినచో తగుశ్రద్ధ పూనగలకోరిక,

గతప్రమాదినామసం॥ర ఫాల్గుణశు౧౫రోజున బూర్గంపాడువాస్తవ్యులును భూస్వాములునుఅగు మ.రా.రా.శ్రీ దుద్దు గురువారంరోజున పైవారిసోదరులగు మ.రా-శ్రీ. దుద్దుకూరివెంకట్రామరసయ్యగారును కళ్యాణోత్సవములుచేయించిరి. మరుసటిదినం సాయంత్రం స్వామిసన్నిధానమున శ్రీమాన్ మరింగంటి రామానుజాచార్యులుగారుతామురచించిన శ్రీ వేణుగోపాల శతకమును చదివి పద్యములభావము విశదీకరించిభక్తులనానందింపజేసిరి. పిమ్మటఇంద్రకంటివెంకటరమణమూర్తిగారు కొలదికాలములో నీయాలయముయొక్క-చరిత్రను స్వామిమహాత్మ్యమును కావ్యరూపముగారచించి ప్రకటింతుమనిసెలవిచ్చిరి. ఈయుత్సవములకు వేయిమందిప్రజలకధికముగావచ్చియుందురు. విశేషించి భద్రాచలదేవస్థానంమేనేజరు మ.రా.రా.శ్రీ చిలుకూరిశాయన్నగారు మిత్రబృందముతోదయచేయుట చెప్పదగినది ఈయుత్సవముల కరుదెంచిన యితర గ్రామాలనుకు భోజనాదివసతులు శ్రీ వేణుగోపాల భక్తసమాజంవారు కల్పించిరి.

మహబూబునగరం

ప్లేగుగడబిడలు

(స్వ. వి.)

౧౯-౩-౧౯౫౧ ఫ.

ఇచ్చట కుమ్మరివాడలో ఒకబోయవానింటిలో ఏదోకారణమువల్ల ఆరుగురుచనిపోగా వారు ప్లేగువల్లచనిపోయినవారని సివిల్ సర్జన్ గారు అందరినిపట్టిటీకాలుతీయుటయేగాక వారము రోజులలో అందరుగ్రామమువిడిచిపోవలసినదని మునుసిపాల్టీవారు చాటింపించిరి. మహబూబ్ సాహెబులు వెళ్లిపోనియెడల నల్లానీళ్లువిడవమని ప్రకటించిరి. ఈవార్త జిల్లాఅధికారికి తెలిసి, పోయిన వారుపోగా, ఉన్న వారు భయపడివెళ్ళవలసిన అవసరములేదనియు, నల్లానీరుకొండుపూటలుసరిగావిడువబడుననియుప్రకటించిరి. అందరికన్న మొదలు సివిల్ సర్జను గారు పిల్లలమర్రియొద్ద క్యాంపు వేసినారు.

బజారుకువచ్చు ప్రతి స్త్రీ పురుషునికిని బలవంతముగా టీకాలుతీయుచున్నారు.

లోకల్ ఫండు దిక్కు నుండి తడకల సప్లై

శ్రీ యం. నారాయణరావువకీలు, మౌ॥ అమీరుబేగ్ వకీలు, మౌ॥ మునీరొద్దీన్ వకీలు లోకల్ ఫండువర్కింగు కమిటీవారు టీదలకొరకై సర్కారిదిక్కునుండి రు ౩౦౦౦ మంజూరిచేయించి కర్నూలునుండి తడకలు తెప్పించినారు. చిట్టీలువ్రాసియిస్తున్నారు.

టీదలుయిండ్లువదలి చెట్లక్రిందకండుకొని బాధపడుచున్నారు. యం. నారాయణరావు గారు హరిజనులయొద్దికివెళ్లి ౬౦ మందిని పేర్లు వ్రాసుకొని వారికితడుకలుసప్లయి చేయించగలనని వారి పంతకముతో చిట్టీలుయిచ్చినారు. ఇంకను వారికి తడుకలుదొరకలేదు.

ధర్మశాలలో పేషాకారు గారి వాసము

మహబూబునగరంలో ప్లేగుగడబడనుగూర్చి సత్తూరురామన్న నిర్మాణముచేసిన ధర్మశాలలో తహసీలుపేష్కారుగారు నివాసముచేసినారు. తేది ౨౫-౩-౫౧ ఫ. వరకు పోగలనని చెప్పినాడట సత్తూరురామన్న గారినివిచారింప ఏమిచేయవలయునిరి.

ఆర్యసమాజ క్రమలు

ఈసమాజముస్థాపింపబడి రమారమి రెండు మాసములుకావచ్చెను. హోలీపండుగకు పతాకోత్సవముజరుపుటకు తహసీలుదారు వినతిపత్రము సమాజమంత్రిద్వారా యివ్వబడెను. దీనికొరకు ఎవరైనఆక్షేపణలుచేయువారున్నారాయని యడుగ యెవరుఆక్షేపించినారో తెలియకుగాని జండాతీయవద్దని ఆజ్ఞచేయుటయేకాక సమాజము ఎవరిఆజ్ఞవల్లస్థాపింపబడినదని నోటీసు యిచ్చినారు. దానికిమంత్రి గారు యెవరిఆజ్ఞ లేకుండగనె సమాజముస్థాపింపవచ్చును, క్రొత్తకానూనుప్రకారము కంపౌండులో యేసమావేశమైన సర్కారువారిఆజ్ఞ లేకుండ జరుపుకోవచ్చునని తెల్పిరి ప్లేగుగడబడవుట్టి సమాజహవనము, సమావేశములు ఇకముందుజరుగ నేరవని శ్రీ సాంబమూర్తి సిద్ధాంతరత్న గారు సెలవిచ్చిరి. ప్రతి సభ్యుడు తమక్యాంపువద్ద వారమునకొకతూరియైన హవనము జరుపుయత్నములుచేయవలయునని సెలవిచ్చిరి. నేటిసమావేశమునకు చాలా తక్కువజనమువచ్చియుండెను. సమాజమందిరము మూసివేయబడెను. ప్రచారకుడు వనపర్తికి వెళ్లిపోయెను

ఆర్యసమాజ ఝుండా ఉత్సవమాగుట

జోగిపేట, ఫాల్గుణ శు ౧౬

ఈఫాల్గుణశు౧౫ ఆదివారము ఆర్యసమాజపక్షమున హోలిదివసమున సమాజపుఝుండా ఊరేగింపుచేతుమని స్థానికతహసీల్దారుగారికితెలుపగా సమాజ మంత్రిగారినిపిలిచి "ఊరేగింపులో ఎందరుపాల్గొంటారు, ఎట్లుజరుగుతుంది" అనివిచారించి, ఏమివిధమైనజవాబునీయక నియత్తరుతైపూరకపంపిరి. తర్వాత తహశీలుదారుపోలీసు ముంతజింగార్లనుదరలపిలిపించిరి. తహసీల్దారు గారువ్రాతమూలకముగాదరఖాస్తు తమకొసంగుమనిరి. అందుల కంగీకరించివ్రాసిఇచ్చితిమి. దానిపైవారు "దరఖాస్తుఇచ్చి జిల్లాకార్యాలయంనుండి అనుమతి తీసుకొనవలసినది" అనివ్రాసిరి. గనుక ప్రతిరోజున మానుకుంటామని తిరిగివచ్చిన 3 గంటలకు మంత్రిగారిపేర తహశీలుదారుగారు "రేపుఝుండా జూలూసుమొదలైనవి బజారులోతీయకూడదు" అని ఒకమురాసిలోపంపిరి, అందులకైనేమంగీకరించి మిన్నకొనినప్పటికిని అమీన్ గారు నాటిరాత్రిపది గంటలకు పటేలుతోచెప్పి తమ్మలివానిచే ఆర్యసమాజఝుండా ఊరేగింపుకు అనుమతిదొరకలేదు. ఎవ్వరుకూడాసభకు పోకూడదు" అనిసాల్గువీధులలో చాటింపించిరి.

ఫాల్గుణశు౧౬ గురువారముఉదయముహవనానంతరము ఆర్యసమాజమందిరములో శ్రీపండిత జయదేవసిద్ధాంతరత్న గారిచే ఝుండావందనము జరుపబడెను. ౧౦౦మంది సమావేశమైరి. శ్రీ మాణిక్ లక్ష్మసింహగారు అధ్యక్షతవహించిరి. పండితుగారు బి. మాణిక్యరావుగుప్త, కె. నాగయ్య, యం. గోవిందరావు గార్లు ఈపండుగకుఒకరినొకరు బూరుతిట్లు తిట్టుకొనుట పేడబురదయాడికరంగు మున్నగునవిచల్లుకొనుట నీతికివిరుద్ధమైనవనిఉపన్యసించిరి మళ్లీపగలు ౮ గంటలునుండి ౨౦౦మందికిపైబడిన జనసంఖ్యతో భజనజరుపబడి, సత్యార్థప్రకాశమును పండితుగారుచదివి వివరముగాతెలిపి ఎల్లరినానందింపజేసిరి. జయజయధ్వనులచేరాత్రి ౯ ముగింపనైనది–

ఇట్లు
ఆర్యసమాజ మంత్రి.

తాండూరుపతిపేట

క్రొత్త జనపరిగణన ఫలితములు

(స్వ.వి.) ౧౯-౩-౫౧ఫ.

ఈఊరిలో ౨౦౦ఇండ్లు, ౧౫౦౦జనముకలగని ఈసారిజనపరిగణనలో తేలినది. చదువుకొనే ఈడుగలబాలబాలికలు ౨౦౦మందికిపైగానున్నారు. కానిచదువుకొనుటకు ఒకపాఠశాలయైనలేదు. ఇక్కడ వెంకటరామయ్య పంతులు చదువుచెప్పుచుండెడివారు. వారు ప్రభుత్వసహాయము లేకపోవుటచే పాఠశాల మూసివేసినట్లు తెలియుచున్నది. ఇక్కడ ఉత్రాపుబల్లాజిల్లా ఆంధ్రజనసంఘకార్యదర్శియగు శ్రీ సుతరాంరెడ్డిగారి సతను, అయిదువర్ణకులఇండ్లు, ఇద్దరుముస్లాజన్లు, విశేషముగాగొండ్లు, కురుములు ఉన్నారు వీరందరు చందాలువేసి ఆత్రాపుబల్లాసంఘముతరపున కొద్ది సహాయముతో పాఠశాలస్థాపించిన బాగుండునని కోరుచున్నారు.

ఇచ్చటికిసమీపంలో బల్లగూడెమునందు ప్రతిసంవత్సరముజరిగే ఈసంవత్సరమున్న జరిగిన ఉత్సవానికి భోగముమేళాను పిలిపించినారు,

క్రొత్తగా వెలసిన చిట్టాలదేవునిగురించి కొందరు ప్రచారముచేయుచు ఈగ్రామానికిరాగా అడ్డుసవాళ్ళకు బెదరిపోయిరి

మల్కాపురంలో దేవుడువెలసినట్లు కొందరు ప్రచారముచేయగా, జనులు బండ్లుకట్టుకొని పోవుచున్నారు

జంగంపల్లి పాఠశాల

(ఒక విలేఖరి)

ఈగ్రామము కామారెడ్డి తాలుకాలోచేరినది ఇచ్చటజనసంఖ్య ౨౦౦౦ కుపైగానున్నది ఇచ్చటఒక ప్రాథమిక పాఠశాలగలదు ఫణిహారం నరసింహాచార్యులుగారు ప్రధానోపాధ్యాయులు మిగులశ్రద్ధతో విద్యాబోధచేయుసామర్థ్యముగలవారు వీరుమాగ్రామమునకువచ్చుట మాయదృష్టమని తలంచుచున్నాము. మాగ్రామముయొక్క అవిద్యాంధకారము చాలాతొలగిపోయినది. ౧౯ అర్దిబెహెష్తు సన ౧౩౬౦ నాడు విద్యాశాఖాధికారి పాఠశాలనుపరీక్షించి మిక్కిలికొనియాడిరి వారువచ్చేయుసరికే గ్రామపరిశుద్ధతబొత్తిగాలేకుండెను గ్రామమంతటను పెంటకుప్పలు, మురికినీటి కాలువలు పరమఅసహ్యముగాయుండెను అందు నగూర్చి యజమాని గారు గ్రామాధికారిసహాయమున శ్రద్ధచేయగలందులకు సలహాయిచ్చి వెడలిపోయిరి. గ్రామపారిశుధ్యతగూర్చితదారర్య హెడ్మాష్టరుగారు మిగులశ్రద్ధచేయుచు ప్రజలకుహితబోధగావించుచున్నారు. అట్టికార్యమునకుగ్రామాధికారుల సహాయమునుగోరుచున్నారు.

ఓ. ఎం. ద్వి. ఆంధ్ర మహాసభ ఆగిపోవుట

ఇల్లెందు తాలూకా ఆంధ్రజనసంఘ అసమ్మతి

(ఒక విలేఖరి)

యిల్లెందు, ౨౫ ౧౫-౩-౫౦ ఫ.

ఇల్లెందు తాలూకా ఆంధ్రజనసంఘ కార్యనిర్వాహకవర్గమువారు సమావేశమైఈక్రింది తీర్మానమునామోదించినారు —

"ఓరుగల్లుజిల్లా ద్వితీయఆంధ్రమహాసభఆహ్వానసంఘమువారు మానుకోట తాలూకా ఈదులపూసపల్లి (తెనుగుపల్లె) గ్రామములో ఆంధ్రమహాసభ, మరియు మహిళాసభయును జరుపుటకై ఆజ్ఞనుకోరినమీదట కఠినమైన కార్యక్రమమును జరుపుకొనునట్లు శ్రీశ్రీ నిజాంప్రభుత్వమువారు అనుమతియొసంగి ప్రజలనాయొక్క ౧౦త్ర్యమును మిక్కిలితారికట్టినందులకు ఈసభవారు తమతీవ్రమైనఅసమ్మతిని తెలియచ్చుచున్నారు"

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర ఫాల్గుణ బ॥ ౧౫

గురువారము

కల్తీ పదార్థాల వ్యాపారము

దారిద్ర్యమనునది ఒక పెద్ద అడుసువలె ఉండునని తోచును. దానిలో ఒక కాలు చిక్కుకొన్నవాడు దానిని బయటికి లాగుకొన యత్నించునప్పటికి రెండవకాలు దిగబడును. రెండవకాలును బయటికితీయునప్పటికి మొదటికాలు దిగబడును. ఈ విధముగా ఎప్పటికిని బయటపడే యోగము కనిపించకుండును. మనదేశ దారిద్ర్యానికి తగినట్లే ఆహార పదార్థములను కల్తీచేసి చౌకధరలకు విక్రయించుట విశేషముగా సాగుచున్నది. దరిద్రులు చౌక కదా అని ఈ కల్తీ పదార్థములు కొని తినేవరకు రోగములు చేరును. ఆరోగములను పోగొట్టుకొనేటందుకు యత్నించుటలో లేనిపోని ఖర్చులన్నియు మీదపడి మరింత దరిద్రులను చేయుచున్నవి. ఇటువంటి పరిస్థితులు దేశమంతటను కానవచ్చుచునేయున్నవి. ఈవిధముగ దారిద్ర్యము వృద్ధి చెందుచున్నది, విషమించేస్థితిలో కూడ పడుచునే యున్నది. దేశానికి ఇటువంటి విషమింపు స్థితినైనను రాకుండ తొలగించుటకు గట్టి ప్రయత్నాలను చేయవలసియున్నది.

ఆహారపదార్థాలలో విశేషంగా నేతికిని, పాలకును, వెన్నకును ఈవిషము పట్టినది. దేశీయులలో అనేకులకు శుద్ధమైననెయ్యి, పాలు దొరుకుటలేదు. నేతిలో ఏమేమో నూనెలు కలుపుచున్నారు. కొన్ని నేతిరకాలు దుకాణాలలో చూపించినపుడు మంచి వెన్ననేతి సువాసన గలిగియుండును. ఇంటికి తెచ్చి కొద్దిగాకరగబెట్టగానే సువాసనగాని దుర్వాసనగాని లేని ద్రవ పదార్థముగా నిలచును. దేశంలో పశువులు సమృద్ధిగా లేనికొరతకూడ ఏర్పడినది. ఉన్నవాటికి మేతసరిగాలభించే అదృష్టాలులేవు. ఈస్థితిలో దేశమంతటికిని చాలినంత పాలు, వెన్న, నెయ్యి పశువులవల్ల లభించకుండ పోవుచున్నది. అందువల్ల మంచి నెయ్యి వెల బీదలకుభరించరానిదైనది. వారల నేతి అవసరములను తీర్చుటకై యుక్తిమంతులగు వ్యాపారస్థులు కల్తీ సరకును అమ్ముటయు, బీదలు ఏదోనెయ్యికదా అని దానినే కొనుచుండుటయు నిరాఘాటంగా సాగిపోవుచున్నది.

ఈదుస్స్థితిని తొలగించు ఉద్దేశ్యంతో కేంద్రశాసన సభ రెండవ శాఖలో సభ్యుడగు శాంతిదాస్ అస్కూర్‌గారి అధ్యక్షతన ఆనీ, సర్దార్ శాంతసింగ్ మున్నగు ప్రసిద్ధులు హాజరైన అఖిల భారత మహాసభయొకటిజరిగినది. ఆసభవారు నాలుగు ముఖ్యములైన తీర్మానములను అఖిలభారత దేశమునకును సంబంధించునట్లు చేసినారు. అందొక తీర్మానము పాలు, వెన్న, నేతులలో కల్తీలేకుండ అమ్మునట్లు చేయుటకు తగిన శాసనాలను చేయవలసినదని కేంద్ర ప్రభుత్వమగు ఇండియా ప్రభుత్వమును, రాష్ట్రప్రభుత్వములను, సంస్థానప్రభుత్వములను కోరుచున్నది. మరొక తీర్మానము పాలు సమృద్ధిగా దేశానికి లభించుటకు చాలినంత పశుసంపద దేశంలో లేదనేసంగతిని సామ్రాజ్య వ్యవసాయ పరిశోధన మండలివారు గమనించవలెనని కోరుచున్నది. మూడవతీర్మానముచే రాష్ట్రీయ ప్రభుత్వములు ఇపుడు చేయబడియున్న ఆహార పదార్థముల కల్తీ నిషేధపు శాసనములను అమలు చేయుటకు గాను కల్తీ పదార్థముల పరీక్షించుటకును, కృత్రిమ పదార్థములకు గుర్తువేయుటకును కార్యాలయములను స్థాపించవలెనని కోరబడినది. నాల్గవతీర్మానముచే ఆహారపదార్థాల కల్తీ నిషేధించుటకు ఇపుడుండే శాసనాలను పురపాలక సంఘములు మున్నగు సంస్థలు ప్రజాసంఘముల సహకారముతో కఠినముగా అమలు చేయవలెనని కోరబడినది. ఈతీర్మానములన్నియు ఆలస్యము చేయకుండ అమలుజరుపుట అత్యవసరము. ఈ సభవారి ఆశయాలను సాధించుటకును, ఈ సభవారి పక్షమున దేశంలో ప్రచారము సాగించుటకై రాష్ట్రీయ సంఘములను ఏర్పాటుచేయుటకును శాంతిదాస్ అస్కూర్‌గారి అధ్యక్షతన నొక కేంద్రసంఘమేర్పాటు చేయబడినది. కల్తీ పదార్థములు ఒకరాష్ట్రమునుండి మరొకరాష్ట్రములోకి పోవుచుండును కాబట్టి ఇటువంటి కల్తీ నిరోధించుటకై కేంద్రప్రభుత్వమువారు గట్టి శాసనముచేయవలెనని అస్కూర్‌గారు తన ఉపన్యాసములో సూచించిరి. నిజముగా ఇట్టిపని జరుగుట చాలముఖ్యము. సభలోని ఉపన్యాసములలో సూచించినట్లు ముఖ్యంగా యుద్ధసమయంలో దేశీయుల ఆరోగ్యమును కల్తీపదార్థముల దెబ్బనుండి రక్షించుట చాల అవసరము గనుకను, ఇప్పటి వైస్రాయి లిన్లిత్‌గో ప్రభువుగారికి ఇటువంటి ఆహారపదార్థ సమస్యల విషయంలో అభిమానముకాబట్టియు, వారి కాలంలో ఈవిషయమునకు తగిన శాసనము సులభముగా ఏర్పడవీలున్నది.

మన హైదరాబాదు కార్పొరేషనువారు కొంత కాలము క్రిందట ఆహారపదార్థాల కల్తీవిషయములో తగిన కట్టుబాట్లు నిర్ణయించుటకు కొంత ఆలోచన చేసియుండిరి. ఆమాట అంతటితోనే సరిపోయినది. ఇపుడు దానిసంబంధమైన ప్రయత్నము కానరాదు. శాంతిదాస్ అస్కూర్‌గారి అధ్యక్షతన ఏర్పడినట్టి సంఘము శాఖనే మన రాష్ట్రములోకూడ ఒకటి ఏర్పాటుచేసి ఈవిషయమై చేయవలసిన కృషిఅంతయు చేయు బాధ్యతవహించుట ఎంతయో అవసరమై యున్నది.

బ్రిటనుకు క్రొత్తరకపువిమానము

అమెరికావారి సహాయము

ఇటలీగ్రీసులయుద్ధం

అల్బేనియాలో ఇటలీగ్రీసులకు జరుగుచున్న యుద్ధంలో మరల గ్రీసుసేనలే ముందంజవేయుచున్నట్లు వార్తలువచ్చినవి. టెపెలినిలో గ్రీకుసేనలు ప్రవేశించెననిపోయిన సంచికలో చూచితిమిగాని, ఆవార్త ఇంకను దృఢముగా తెలియలేదు. డెవాలీలో, యూగోస్లావ్ ప్రదేశములలో ఇటలీసేనలు గ్రీకులను ముమ్మారు ఎదిరించి చాలనష్టపడెను. పోయిన సంచికలో తెల్పినట్టి ఏడువారాలయుద్ధంలో నాలుగు ఇటాలియన్ డివిజనులు నాశనమైనవని ఇపుడు తెలిసినది

తర్వాతవార్తలలో అప్రాసెనదిదగ్గర ఇటాలియన్లు గ్రీకులపై [illegible] అనేకులు మరణించిరనియు, ఆరాస్ నదిదగ్గర క్రొత్తగా ముందంజవేసిన ఇటాలియన్ సేనలు గ్రీకులపైబడగా తరిమివేయబడినవనుటయు ముఖ్యమైనవి తక్కిన వివిమానదాడుల వార్తలు. ఇటాలీ యుద్ధవిమానాలు కి [illegible]. మైటిలీన్ దీవులమీదను, ప్రెవెజామీదను బాంబులు వేసినవిగాని నష్టమెక్కువలేదు. గ్రీసులోపశ్చిమభాగములో బ్రిటిషువిమానాలుపయోగించుచున్న కేంద్రముపై బాంబులువేసిన యిటాలియను విమానములలో ఒకటికూల్చబడినది. బాంబులవల్ల కొద్దిగానష్టం కలిగెను. కార్ఫూదీవిమీదకూడ ఇటాలీయుద్ధవిమానాలు మార్చి ౨౨ వ తేదీ బాంబులు వేయుటచే కొద్దినష్టము కలిగెను.

ఆఫ్రికాలో ఇటలీ బ్రిటనులయుద్ధము

ఆఫ్రికాలో ఇటలీ బ్రిటనుల యుద్ధంలో అన్నిరంగాలలోను బ్రిటిషుసేనలు మరికొన్ని ప్రదేశాలను ఆక్రమించినవి.

సోమాలీలాండురంగంలో అబిసీనియాసరిహద్దుదగ్గర బ్రిటిషుసోమాలీలాండు రాజధానిపట్టణమగు బార్బరానుఇదివరలో ఇటాలీయులు పట్టుకొనియుండిరి. మార్చి ౧౮ వ తేదీ నాటికి తిరిగి బ్రిటిషువారు దానినిపట్టుకొనినారు. బార్బరానుండి బర్కరావరకుగల ప్రదేశమును పట్టుకొనుటకై బ్రిటిషుసేనలుయత్నించుచున్నవి. బర్బరానుండి బార్బరాసరకుగలరోడ్డు బ్రిటిషుసేనలకు ధ్వంసమైయున్నది. బ్రిటిషుసోమాలీలాండుఅంతయు ఇపుడు బ్రిటిషువారివశములోనున్నది.

అబిసీనియాలో బ్రిటిషుసేనలు పడమటనుండియు తూర్పుదిశనుండిఅబిసీనియా దక్షిణభాగంలో నెగెల్లిపట్టణంమీదకును, జిజిగానుండి హారారుపైకి నడుచుచున్నవి. మార్చి ౨౩ వ తేదీనాటికి నెగెల్లిని బ్రిటిషువారు వశముచేసికొని నెగెల్లినుండి ఉత్తరమునకుఒకరోడ్డును, తూర్పునకొకటియు, పడమటికొకటి [illegible]. నెగెల్లి చిక్కినందువల్ల ఉత్తరంలో ౨౦౦ మైళ్ళదూరంలోనున్న అడిస్ అబాబామీదికిపోవుట సులభమగుచున్నది. బ్రిటిషుసేనలు దేశ [illegible] మైళ్ళదూరంలోనుండే చోట్లను విమానాలతోసేనలు. రాజకీయాధికార [illegible] నిపోయిపట్టుకొనుచున్నవి. జిగ్‌జిగానుండి పడమటచాలముఖ్యస్థానాలనుపట్టుకొన్నవి.

ఇరిత్రియాలో ఇటాలీయుల పక్షమునకున్న కెరెన్‌పట్టణమును బ్రిటిషుసామ్రాజ్యసేనలు ముట్టడివేసినవి. ఇపుడు కెరెన్‌కు మూడు నాలుగు మైళ్ళదూరంలో పోరాటము జరుగుచున్నది

లిబియాలో ఈశాన్యదిశగా [illegible] మైళ్ళదూ- రంలోనుండు జెరబూబును బ్రిటిషువారు ఇదివరలో పట్టుకొనియుండలేదు. ఇపుడుపట్టుకొన్నారనివార్త వచ్చినది.

ఇకవిమానముల పోరాటముల సంగతి: బ్రిటిషువిమానాలు కెరెనుచుట్టు పక్కల ఇటాలీయుపైనిక స్థావరములపై మార్చి ౨౦ వ తేదీనను, అస్మారాలోని సైన్యములమీదను, గోండారు ప్రాంతముపైనను, ఆఫ్‌డెం, గోరాఆనుచోట్ల రైల్వేమీదను, ఇతరప్రదేశాలలో శత్రుసామగ్రి మోటారులమీదను మార్చి ౨౨ వ తేదీనను బాంబులువేసినవి. దక్షిణాఫ్రికాప్రభుత్వపువిమానదళంవారు అడిస్ అబాబాకురైలుమార్గంపై వెళ్లుచుండిన రైళ్ళమార్గంపై ౨౨ వ తేదీన బాంబులువేసిరి.

ఇటాలియసేనలు ఆఫ్రికాలోను అల్బేనియాలోనుకూడ వరుసగాపరాజయములు పొందుచున్నందునవల్ల ముసోలినీకి మనోవ్యథచే ఒకవిధమైనపిచ్చియెత్తి నిద్రపట్టనట్లును, పడకమంచము విడువనట్లుగా [illegible] చేయుచున్నట్లును జినీవానగరములోని పత్రికలు కల్పనలల్లుచున్నవి

మార్చి ౧౮ వ తేదీన మాల్టాపైకిజర్మనువిమానాలువచ్చెను గాని బాంబులను వేయలేదు. ౨౨ వ తేదీన దాడిచేయవచ్చినజర్మనువిమానాలలోనుండి ౧౩ కి—౧౪ కూల్చబడినవి. ౨౩ వ తేదీ నకూడ ఒకటిం జర్మనువిమానములు క్రిందకూల్చబడినవి,

జర్మనీ బ్రిటనుల యుద్ధము

మార్చి ౨౦ వ తేదీరాత్రి జర్మను విమానాలు తొలిజాముననే బ్రిటను పైకిపోయి పైబునిభాగంలో ఒకపట్టణముమీద (పేరుచెప్పలేదు) రాత్రి ౧౨ గంటలవరకు బాంబులువేయుచుండెను కచేరీలు, పల్లెకుఘరాను, దుకాణాలు, యిండ్లుచాలానష్టపడినవి, జనులు కూడచాలా నష్టపడిరి. ౧౦౦—౨౦౦ అంకెలందరో కూలినయిండ్ల క్రిందపడిచచ్చిరి మూడు అపురూపుల నష్టమైనది మార్చి ౨౦౨౧ తేదిరాత్రి గూడ ప్లిమత్ అనుపట్టణంమీద జర్మనువిమానాలు బాంబులువేసి చాలానష్టం కలిగించిన బ్రిటిషుఱేవుపట్టణముపైదాడికల్ల లివర్‌పూల్ యూనివర్శిటీ లేదు [illegible] మ్యాజియం. పెద్దతనువ్రిపాడయ్యెను, మార్చి ౨౨ వ తేదినరాత్రిలో బ్రిటనుపైకివచ్చిన రెండుశత్రువిమానాలు క్రిందకూల్చబడెను ౨౩ వ తేదీపగలు జర్మనువిమానములచలన ము కొద్దిగను దెను రెండుజర్మను విమానాలుక్రిందకూల్చబడెను, ఆనాటిరాత్రి ఇంగ్లాండుతూర్పుభాగంలో ఒకప్రదేశముపై కొన్నిబాంబులవల్ల యిండ్లుజనము కొద్దిగానష్టపడుటతప్ప నవేమియులేదు, మార్చి ౨౪ వ తేదీ పగలు ఇంగ్లాండుమీదను దక్షిణవేల్సుమీదను, ఆగ్నేయతీరంమీదను జర్మనువిమానాలు తిరిగి బాంబులనువేసెను ఒక జర్మనువిమానముక్రింద కూల్చబడెను.

బ్రిటిషువిమానాలు మార్చి ౧౮ వ తేదీరాత్రి ఫ్రాన్సులో జర్మనువారి ఆక్రమణలోనున్న స్థానములలో కొకటియగు లోరియాంటు రేవుపై తీవ్రమైనదాడి చేసెను. ౨౦ వ తేదీన ప్రెస్టు లోరియంటుపై తీవ్రమైనదాడిచేసెను ఆరోజునుండి బ్రిటిషువిమానాలతిరిగిరాలేదు ౨౧ వ తేదీపగలు [illegible] సముద్రంలో యుద్ధనౌకలసహాయముతో పోవుచుండిన ఒకపెట్రోలునౌకమీదను, ఫ్రెంచి తీరమువద్ద పోవుచుండిన కొన్ని సామగ్రినౌకలమీదను, వాయువ్యసముద్రతీరంలో ఓడలమీదను బాంబులువేయబడినవి. ౨౨ వ తేది ఉదయం వాయువ్యసముద్రంలో ఒకశత్రుసామగ్రినౌకపై బాంబులువేసినవి. ౨౨ వ తేదీరాత్రి బర్లినునగరమును, కీలురేవుపట్టణమును, క్వైబెరాన్ రేవులపై బ్రిటిషువిమానాలు బాంబులువేసినవి.

బ్రిటనుకు అమెరికా సహాయము

ఏకధాటిగా రకేలమైళ్లు అగకుండాపోగలిగి ౧౦౦ మందిపాయూధసైనికులు ఎక్కగలిగే, క్రిందనుండి ప్రయోగించే శతఘ్నులదెబ్బల కందనంత ఎత్తులోపోగల క్రొత్తరకపు విమానపుకోటల మెరికాలో తయారుచేయబడినది. ఈరకపు మొదటి విమానం (దీనిపేరు లిబరేటరు) ఇంగ్లాండుకుచేరినది.

అమెరికాలోని నౌకాకాలలయందు బ్రిటిషునౌకలు మరమ్మతు చేసికొనుటకు రూజ్వెల్టుగారు అనుమతించిరి. బ్రిటనుకు తొందరగా నౌకలనుపంపుటకై అమెరికాలో నౌకానిర్మాణ కార్యములను రెండింతలు చేయ యత్నించుచున్నారు.

ఇపుడుఇంగ్లాండునుండి అమెరికాకువుండే దూరంమూడింట రెండుపాళ్ల మేరలో రెండుజర్మనుయుద్ధనౌకలున్నవట. కొన్ని జర్మను నౌకలున్నవట. కొన్నిజర్మను నావలు, కొన్నిఇటాలియనువావలు దక్షిణఅమెరికాలోకొంత సరకులు నింపుకొనివచ్చుచుండుటచే వాటికిబ్రిటిషువారల నుండిబాధలేకుండ జర్మను యుద్ధనౌకలుకాపలాకై ఉన్నవట.

జపాను-చైనాలవ్యవహారాలు

షాంఘాయి నాంకింగురైలుమార్గము పాడుచేసి జపానువారికి ఒత్తిడికలిగించు సంకల్పముతో పనిచేయుచున్న చైనీయసేనలకును జపానీయసేనలకును షాంఘాయికి ౧౦౦ మైళ్ళదూరంలో వైహూసరస్సుదగ్గరఘోరయుద్ధముజరుగుచున్నది

జపానువిదేశాంగమంత్రి మత్సువోకాగారు మార్చి ౨౪ వ తేదీన ధ్యాన్యాంగ్ ముఖ్యపట్టణమును వదిలిపోయిరి. అక్కడమార్షల్ స్టాలిను గారితో సంభాషించెనట. తర్వాత జర్మనీ, ఇటలీలకు ప్రయాణముగుదురు. జర్మనీఇటలీలతో జపానువారి ఒడంబడికమున్నట్టిదే జపానువిదేశాంగవిధానము సాగుచుండునని చెప్పిరి.

స్పెయినువైఖరి

మార్చి ౨౨ వ తేదీన స్పెయినువిదేశాంగమంత్రి ప్రసంగించుచు యుద్ధముచేయు దేశములు యుద్ధావసరములకొరకు స్పెయినులోనిప్రదేశాల కాశపడకుండ స్పెయిను జాగ్రత్తగా నుండవలెననియు, తనకొటస్థ్యము నిలుపుకొనుటకవసరమైన యుద్ధంచేయుటకు సిద్ధంగానుండవలెననియు, కొన్నిశతాబ్దాలుగా అనుభవించుచున్న అపాయముల్లదశనుండి బయటపడుటకు స్పెయిను ఉత్కంఠతో యున్నదనియు చెప్పిరి.

రష్యాలో సైనికులసాధనములు

రష్యాలోని సైబీరియాలోను, కీవులోను రష్యాసేనలు యుద్ధాకాలానికి తగినసాధనము చేయుచున్నవి.

వెంకటేశ్వర క్షేత్రము

నిజాంరాష్ట్ర పద్మశాలి మహిళా మహాసభ.

చైత్రశు ౧౪ శుక్రవారం పగలు ౨ గంటలు మొదలు సాయంకాలము ౫ గంటలకు వరకు నిజాం పద్మశాలి మహిళా మహాసభజరుగును. ఈసభకు శికింద్రాబాదు వాస్తవ్యురాలగు శ్రీమతి గిడుతూరి రామానుజమ్మగారు అధ్యక్షతవహించును. శ్రద్ధ గలవారు వాస్తవ్యురాలగు శ్రీమతి తోటి సోదరీమణులందరు విచ్చేసి సభను జయప్రదము చేయుదురు,

ఇట్లు విన్నవించు,

వనం సత్యమ్మ

కార్యదర్శి, ని. ప. మహిళాపద్మశాలీయ సంఘం.

పుంజాల శకుంతలబాయి

అధ్యక్షు. ని. ప. మహిళాపద్మశాలీయ సంఘం.

సూచన.—ఈ సభకు తెలుగుపద్యములు తెలుపుకొనగలవారు తీర్మానము పంపదలచినవారు చైత్రశు ౭ సప్తమిలోపల మాకార్యాలయమునకు పంపవలయును, మాకార్యాలయమును "శ్రీమాన్ వనం కృష్ణమూర్తి పెన్షనర్ గారు మామిడిపల్లి మహబూబాబాదు వరంగల్ జిల్లా నైజాం" మాయొక్క రైలుమార్గంగలదు.

అష్టమాంధ్ర మహాసభాధ్యక్షుని ఎన్నిక

శ్రీ రావి నారాయణరెడ్డిగారు ఎన్నుకోబడిరి

[ఓ.వి] హైదరాబాదు దక్కను మార్చి ౨౫:

ఈరోజు శ్రీ ఖాన్ బహదూర్ శ్రీ సదర్ లో ని. రా ఆంధ్రమహాసభ స్థాయీ సంఘసమావేశము జరిగెను అందు నల్గొండ జిల్లా హుజూర్ నగరు తాలూకా చెందిన చిలుకూరు గ్రామములో జరుగనున్న అష్టమాంధ్రమహాసభకు అధ్యక్షునిఎన్నికకై జిల్లాసంఘములనుండి అనగా నల్లగొండ ఆహ్వానసంఘము జిల్లాసంఘము మహబూబునగరం. కరీంనగరం, వరంగల్ ఆత్రాఫ్ బల్దానుండి శ్రీయుతులు రావి నారాయణరావుగారికే ఓట్లు వచ్చియుండి మిగత జిల్లాలనుండి ఏవిధమైనఅభిప్రాయములు రానందున నారాయణ రెడ్డిగారినే ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి.

మ.ఘ.వ. నిజాంప్రభువుగారు

హైదరాబాదు మార్చి ౨౫

మ–ఘ–వ–నిజాంప్రభువుగారు మార్చి ౧౯ వ తేదిన ఉదయం పదిగంటలకు శ్రీమాన్ నవాబు సల్లాబుద్దీన్ ఖాన్ గారి భవనములో జరుపబడిన మజ్లిసులో పాల్గొనిరి. శ్రీ ప్రభువుగారు మాన్ నాబ దేవాన్ ఖాన్ ఖాన్ గారిమహలోయిరి సాయంకాలము నాంపల్లి లుత్ఫుద్దౌలాబహాదర్ గారి హాయిగా కమటీసభ్యులగు మీర్జామహమ్మదలి బేగు గారి మజ్లిస్ లో పాల్గొనిరి.

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

ఉగాదిసమావేశము

హైదరాబాదు(దక్కను) నగరములో సుల్తానుబజారులో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయములో ఉగాదినాడు సాయంకాలము ౫-౪ గం లనుండి పంచాంగ శ్రవణము. రమల ప్రశ్నలు. వినోదకవిత వివిధవాద్యసమ్మేళనము, వేషధారణలు, ఘటవాద్యము, ప్రహసనము. ప్రక్రదన తా.. బూలప్రసాదములు, సోదరీమణులకు పసుపు కుంకుమలు అను వేడుకల కార్యక్రమములు జరుగగలదు. కావున ఆ దిన సకాలమునకు రావలెనని పైనిలయపు గౌరవకార్యదర్శిగారు ప్రార్థించుచున్నారు.

వరంగల్ జిల్లా సభాటంకమునకు బ్రిటిషు ఆంధ్రుల అసమ్మతి

ఆంధ్రస్థాయి సంఘమువారి తీర్మానము

(ఓ. వి.)

బెజవాడలో మార్చి౨౦వ తేది ౧౯౪౧ ఆదివారము జరుగనున్న బ్రిటిషు ఆంధ్ర మహాసభా స్థాయిసంఘములో మ.ఘ.వ. శ్రీ నైజాం ప్రభుత్వమువారు ఓరుగల్లుజిల్లా ఆంధ్ర మహాసభవారియెడ జూపిన న్యాయభావమును ఖండించుచు తీర్మానము ప్రవేశ పెట్టబడునట్లును. నిజాం రాష్ట్ర మునకు మన స్థాయిసంఘసభ్యులగు శ్రీ పట్టిపోట ఆళ్వారుస్వామిగారు పై స్థాయిసంఘ సమావేశమునకు వెళ్లనున్నట్టులను తెలియుచున్నది.

స్కాలర్షిప్పు ఫర్మాను

హైదరాబాదు, మార్చి ౨౫

హాజీమహమ్మదు నూర్ ఖాన్ ముతవలీగారి పుత్రునికిని, పుత్రికకును చదువుసాగించుటకు స్కాలర్షిప్పులీయ వలెనని ఫర్మానుజారీచేయబడినది.

ఆదిహిందువులలో విభేదములు తొలగించు యత్నము

వివిధపక్షీయులగు యువకులసమావేశము

సికింద్రాబాదు–దక్కను, మార్చి ౨౨

ఇపుడు ఆదిహిందువులలోనుండే విభేదముల నుతొలగించి అన్ని పక్షాలవారలకును ఐకమత్యము కుదుర్చు నుద్దేశ్యముతోను, ఆదిహిందువుల ఉన్నతి కై ప్రయత్నించుఉద్దేశ్యముతోను యం. బి. గౌతముగారి అధ్యక్షతన మార్చి ౧౬వ తేదిన సికింద్రాబాదులో శ్రీచెన్నకేశవస్వామి దేవాలయంలో భిన్నపక్షీయులగు ఆదిహిందూయువకుల సమావేశ మొకటిజరిగినది.

ఇపుడు - న్యాయస్థానములో జరుగున్న అభియోగంలో బి. యస్. వెంకటరావుగారికిని వారి కార్యదర్శియగు జె. హెచ్. సుబ్బయ్యగారికిని రాజీకుదుర్చవలెనని బి. శ్యామ్‌దాస్, కె. రామకిష్టయ్యను న్నగువారలుసూచించిరి న్యాయస్థానంలోని వ్యవహారము "హైదరాబాదు స్టేటు డిప్రెస్డుక్లాసెసు అసోసియేషన్"కు సంబంధించినది కాబట్టి ఆవ్యవహారాన్ని అఅసోసియేషనుయొక్క కార్యవర్గమువారు పరిష్కారముచేయవలెననిదేయని బి. హనుమంతరావు, పి. నరసింలుగార్లుచెప్పిరి సూచనగురించి ఓట్లులెక్కించగా ఓడినట్లు తేలినది.

అన్నిపక్షాలవారలనుకలుపుటకు మార్గములను తెలుపుటకై వేర్వేరు అభిప్రాయాలుగల పక్షాల సభ్యులును, ప్రముఖప్రచారకులును ౧౩ మందిగల ఒకసంఘము ఎన్నుకొనబడినది. ఈసంఘమునకు పేరు ఏమనియుండవలెనని కొంతదూరము చర్చజరిగెను. బి. నరసింములు, జే. కాశీనాధం, పి. మల్లికార్జునంగారు "నిమ్నజాతిసంఘము" అని యుండవలెననిరి. పి యల్, బాబురావు, పి. నరసింలు, సి. యస్. యతిరాజన్‌గారు "నిమ్నజాతి" అనేపేరునిరుత్సాహకరంగా ఉన్నదనిరి. మరియువారలు ఏన్నోఏండ్లనుండి 'ఆదిహిందూ' అనేపేరులోకంలో వాడుచున్నారనియు, దానిన్ప్రభుత్వములుకూడ ఒప్పుకొన్నవనియు చెప్పిరి. బి. యస్, వెంకట్రావుగారిచే యం. వి. భాగ్యం పిళ్లెగారి అధ్యక్షతన సమావేశపరచబడినసభలో అత్యధికసంఖ్యాకులు ఇప్పుడుండే "హైదరాబాదు డిప్రెస్డుక్లాసెస్ అసోసియేషను" పేరును "ఆదిహిందూ అసోసియేషన్" అనిపెట్టవలెనని ఓటిచ్చియుండిరి. ఆసభలోనుండిన కే. శే. యం. వి. భాగ్యరెడ్డిగారు "ఆదిహిందూ" అనేపేరునకు జయంకలిగినందుకు చాలసంతోష పడియుండిరి. తుదకుఓట్లులెక్కించగా "ఆదిహిందూ" అనుపేరుపెట్టవలెనన్న వారిసంఖ్యయే ఎక్కువగానుండెను.

ఈక్రింది రెండుతీర్మానములును పి. మల్లికార్జునంగారిచే ప్రతిపాదించబడి అధికసంఖ్యాకుల ఓట్లచేత్రోసివేయబడినవి:—

౧. నిమ్నజాతీయులనందరిని, ప్రచారకులను పత్రికలలో ప్రకటనచేయరాదని ప్రార్థించవలెను

౨. స్థానికపత్రికల సంపాదకులను నిమ్నజాతీయులనుగూర్చి వాదోపవాదములకు అవకాశమిచ్చేవ్రాతలను ప్రకటించవలదని ప్రార్థించవలెను.

ఎన్నుకొన్నసంఘమునకు సలహానిచ్చుటకును, అసంఘసమావేశములను జరిపించుటకును అధికారము తాత్కాలికముగ పి నరసింములుగారికీయబడినది

సభనుసమావేశపరచిన పి మల్లికార్జునంగారు అధ్యక్షునికి కృతజ్ఞతా వందనములర్పించినతర్వాత రాత్రి ౧౧ గంటలకు సభసమాప్తమయ్యెను.

సభకు అనుమతినిరాకరణ

సుభాషుబోసుగారినిగూర్చి ప్రార్థనచేయుటకై బహిరంగసభనుజరుపుకొనుటకు అనుజ్ఞకోరగా హైదరాబాదునగర రక్షకశాఖాధికారి అనుమతీయవీలులేదని తెలిపినారట. అందుచేసభ జరుగదని. సభఏర్పాటులకార్యదర్శి ప్రకటనచేసినాడు.

మహబూబునగరంలో ప్లేగు

హైదరాబాదు [దక్కన్], ఆర్దిబెహష్టు ౨౦

మహబూబునగరంలో ప్లేగువచ్చినందువల్ల మహబూబునగరం తాలూకాయంతయు ప్లేగుదూషితమని ప్రకటించినట్లు ప్రభుత్వప్రకటనశాఖవారినుండి తెలిసినది.

చందాదారులకు మనవి

చందాదారులు మా కార్యాలయమునకు జాబులు వ్రాయునపుడు, మనిఆర్డర్లు బంపునపుడు, తమ చందానెంబరు వ్రాయుటయందు తగుశ్రద్ధ గైకొనటలేదు చందా నెంబరు వ్రాయనిది వెంటనే జవాబీయుటకు వలనుపడదు. కాన చందాదారులెల్ల ముఖ్యముగ గమనింపకోరెదము.

మేనేజరు, గోలకొండపత్రిక.

బాలవైశ్య వితంతూద్వాహము

(ఒ. వి)

సికింద్రాబాదు దక్కన్ మార్చి ౨౨

విక్రమనామ సంII ఫాల్గున బII౪ఆదివారం 16-3-41తేదిన వితంతు వివాహ కార్యదర్శి సింగారపు దామోదరంగుప్త గారి గృహమునందు హైదరాబాద్ కాపురస్థులగు రాజేశ్రీ. ఆకుతోట చంద్రయ్యగారి పుత్రుడగు శ్రీవీరయ్యగుప్త గారికిని, మా సేవా సమితిలో యున్న చిII సౌII మణెమ్మకును వివాహమువహావైభవముగాను మూరు నాలుగువందల అతిథులచే ఉత్సాహపూరితముగా జరుపబడెను. యథాప్రకారముగా ,ఉపన్యాసములతోను, అతిథుల భోజనాదుల తోను మహావైభవముగాజరిగినది.

జీవరక్షప్రచారము

(ఒకవిలేఖరి)

దక్షిణహైద్రాబాదనగరజీవరక్షా జ్ఞానప్రచారకమండలీ అధ్యక్షుడగు సేటు శ్రీమాన్ లాల్ జీ గారి ఆజ్ఞానుసారము. విశ్వనాథపల్లీజాతర తరువాత ఆంధ్ర దేశములో మచిలీపట్టణం లో శ్రీరామలింగేశ్వర దేవాలయముదగ్గర మూడు దినములవరకు డంకావాద్యముతో హరికథలు మ్యాజిక్ లాన్‌టర్ భజనలచేయబడినవి అనేక వేలజనులు ఆనందించిరి దీనిలో పండిత యం. కృష్ణస్వామినాయుడుగారు ఉపన్యాసములు,హరికథలు, మ్యాజకులాంతర్ ప్రదర్శనములు ఇచ్చి అందరికిని ఆనందముచేసిరి. భజనికులు ఇరుగురు ఆంధ్రదేశములో ప్రచారము చేయుచున్నారు. మార్చి ౧౫ వతేదినుండి ఈ నాలుగుదినములనుండి గుడివాడలో ప్రచారముచేయుచున్నారు. ౨౧ వతేది బయలుదేరి తెనాలికిపోవుచున్నారు. ఈప్రకారముగాఇంకామూడు మాసము వరకు ప్రచారముజరిపి తర్వాత హైద్రాబాదుకు వచ్చుదురు.

ఆంధ్రోద్యమ ప్రచారకులపై దుష్ప్రచారము

౧౩-౩-౪౧ గోలకొండపత్రికలో ప్రచురింపబడిన మధిర ఆంధ్రజనసంఘ ప్రచారకుల దుష్ప్రచారమునువార్తనుచూచి ఆశ్చర్యపడితిమి. జీవిత సర్వస్వముచెచ్చించిన శాంతిమూర్తులనిట్టి అపోహలకుగురిచేయుట విచారకరము. నిజాంరాష్ట్రాంధ్ర జనసంమాశయములకు విరుద్ధముగా, భోపానిలయమునుద్ధరింపబూనుకున్న సమాజమువారిని ప్రచారకులు నష్టపరచిరనువార్తను సంశయించి శ్రీయుతులు వెంకటపతి, నాగేశ్వరరావుగార్లను విచారించగా జరిగినకథనిటుల జెప్పిరి.

"మేముతిరునాళ్లకు లక్ష్మీపురం ప్రజలకోరికపైప్రచారమునకేగితిమి. మాకచ్చట శ్రీ తహశీలుదారు, పోలీసుసబ్ఇన్స్పెక్టరుగార్లుకలరి, వారితోతిరునాళ్లలోదమ్మువారలపై నేమైనసన్నాలు వసూలుచేయుటకలదాయని ప్రశ్నించితిమి, దానికి శ్రీవారు రికార్డులుచూచిలేవనియు, ఇచ్చటి ప్రజలకేమైన కష్టములున్నవా యనిముఅడిగిరి. మేమచ్చట పలుకుబడిగలవారు ప్రతిమకొనవామనొద్దను బలవంతముగా వసూలుచేయుమామూళ్లను, జూదములు వధ్యపానములుమున్నగు దుర్నీతులనుగురించివివరించితిమి. దానికిశ్రీవారు తాముగూడనిరోధించుటకు ప్రయత్నించుదుమని వాగ్దానముగావించిరి. మేముగూడ అచ్చటనున్న ప్రజలకుపైవిషయములనుండి విముఖులగుటకు కొంతముకోబోధించితిమి; కృతకృత్యులమైతిమి. శ్రీవారలుమాచర్య నభినందించిరి" ఇదిమాప్రచారకార్యక్రమము.

వదపత్లాడగ్రామభోపానిలయ సహాయమునకు ప్రదర్శింపబడు నాటకములకు భాషానేతప్రధానముగానెంచి, మేమిరువురము ౧౫-౩-౪౧ టిక్కట్లుతీసుకొని నాటక ప్రదర్శనమునకుగూడ వెళ్ళితిమి' ఆప్రదర్శనమునకు ప్రధానులుగు భాషాప్రియులగు వేమిశెట్టి అనంత రామయ్యగుప్తగారుఆచట నేయుండిరి, నాటకమెట్లున్నను. భాషానిలయపోషణముకొంతవరకు సార్థకపడినది. రెండవరోజునాటకమునకు శ్రీయుతులగు గుప్తాగారు లేరనియు, తిక్కారణముగామిగతవారిలో సర్దించుకొనుశక్తి లోపించుటచే రెండవప్రదర్శనమునకు నష్టమువాటిల్లెననియు తెలిసినట్లుప్రచారకులుతమగాధను వివరించిరి.

నిజాంరాష్ట్రములోగల జనాభాలోచదువుకున్నవారిసంఖ్యయే తక్కువ. అందునను తెమదుపులిట్టిదేశహితకార్యములలో వినియోగించువారు చాలాఅరుదు ఈస్థితిలోశ్రమలకోర్చి పాటుపడి పనిచేయువారిపై యిట్టిలేనిపోనిదుష్ప్రచారములు వ్రాయుటతగదు.

మామునూరు నాగభూషణరావు.



వృష సంవత్సరములో కాలమాన పరిస్థితులు

(శ్రీ భో. వెంకటరామేశ్వరశర్మ జోషీగారు)

శ్రీవృషసంవత్సరమున రాజు శుక్రుడు, మంత్రి రవియు, సైన్యాధిపతిశని, పూర్వసస్యాధిపతి బుధుడు, అపరసస్యాధిపతిరవి, అర్ఘాధిపతి శని. మేఘాధిపతిశని, నీరసాధిపతిశుక్రుడు, రసాధిపతిగురు, ధాన్యాధిపతిచంద్రుడు, పశ్చాద్ధాన్యాధిపతి రవి. ఇట్లు రాజాదినాయక పాలితవర్గమేర్పడును. ప్రధానామాత్యుడు పాపుడును, రాజమంత్రులన్యోన్యవైరులును గాన రాజాదియోగ్యతలంబట్టివిచారించగా రాజ్యమునఅశాంతిప్రబలి, పాలనామార్గమునిరోధింపబడును. సమిష్టిపాలితులు అభివృద్ధినొందక సౌఖ్యములేక యుందురు.

చాంద్రమానముచే వృషసంవత్సర మగుటవల్ల భూమి ధనధాన్యములచే నొప్పియుండును. మేఘములువర్షించుటయందు దాసక్తములైయుండును. బ్రాహ్మణులు యజ్ఞకర్మల నాచరింతురు రాజులు యుద్ధాసక్తిగలవారగుదురు

బార్హస్పత్యమానమునుబట్టి విజయసంవత్సరమగుటవలన భూమియందంతటను అధికసస్యములు, జలములు నుండును. సర్వజనులును సంతసముతో విహరింతురు. రాజులు జయాసక్తులై యుందురు, పూర్వధాన్యములు స్వల్పముగ ఫలించును,

గురుదయావశమున కార్తీకసంవత్సరమగుటవల్ల ఎల్లప్పుడు లోకులు పాపమునకు లోనై యుందురు. దేవతలుస్మరణీతులచరు, రాజ్యము చోరులచే నాక్రమించబడును.

ఈసంవత్సరమున శుక్రునకు రాజత్వమునచ్చుటచే భూమి జలపూరితమైన తటాకాదులచే నొప్పియుండును. జనము భయరహితమై ధనముకలదైయుండును. గోవులు మిక్కిలి పాలనిచ్చునవియైయుండును. లోకులు సుఖముగలవారైయుందురు

సూర్యునకుమంత్రియగుటచే క్షీరములు, ధాన్యము, పుష్పములు, మున్నగునవి శూన్యమైయుండును. రాజులు పరస్పరవైరులై యుద్ధముచేయుదురు. జనము రోగచోరాద్యుపద్రవములవలన భయమునొందును. ఆకలిచే పీడింపబడును. భూమి అగ్నిచేదహింపబడును, జగతిస్వల్పమైరులు కలుగును. ధరలు హెచ్చును. వర్ష ప్రతిబంధకము కలుగును

శని సైన్యనాయకుడైనందున రాజులు అధర్మనిరతులై సైన్యములేనివారగుదురు. మనుజులు పాపమునాచరించుచు నొకరినొకరు బాధించుచుందురు

బుధుడు పూర్వసస్యాధిపతి యగుటవలన భూమిజలసమృద్ధమైయుండును. భయరహితులైనజనులు సుఖమునొందెదరు. సర్వధాన్యములు ఫలించును.

రవి పశ్చాత్ సస్యాధిపతియైనందున ఖండవృష్టియును, పైరులనాశము, జనులకువ్యాధిబాధయు, రాజులు దారుణముగ పోరుచుందురు. చోరులు స్వేచ్ఛావిహారము సలిపెదరు. గోవులు పాలులేనివైయుండును.

ధాన్యాధిపతి చంద్రుడైనందున విశేషముగ ధాన్యములభించును. ఆవుల కుడిపాలు లభించును. జనసమూహము పుత్రపౌత్రులచే కూడుకొనియుండును మేఘసముదాయము విశేషజలమునొసగును.

మేఘాధిపతిశనియైనందున ప్రజలకుచోరభయము, రోగవృద్ధియును కందమూలఫలపుష్పములు మున్నగునవి తగ్గుచున్నను ధాన్యములేకపోవుటయు సంభవించును. ఎప్పటనువర్షింపకయుండును ప్రభుత్వకోశాగారములు నష్టమగును. కొద్దిగచలిబాధయు కలుగును

అర్ఘాధిపతిశనియైనందున మధ్యమవృష్టిభూమి రోగచోరాగ్నులచే నాక్రమించబడును. భయముకలుగును అహారవస్తువుల సమృద్ధితగ్గియుండును భూమియందుకృష్ణధాన్యములు ఫలించును.

రసాధిపతిశుక్రుడైనందున ఉప్పు, చెరుకుమున్నగునవి, అగిసెలు, లక్క, సీసము, తగరము కంచు, నధికమునొందవు. దసలిపట్టు గోవులు అభివృద్ధినొందును.

నీరసాధిపతి బుధ ఫలం

బుధుడైనందున గరుడపచ్చలు మరకతములు మున్నగురత్నములు వివిధధాన్యములు అన్నియు నభివృద్ధినొందును,

నవనాయకుల దేశ విశేష ఫలమ్

నవనాయకులలోరాజుయొక్క ఫలముకాశ్మీరకాంబోజదేశములకును! మంత్రిఫలము బాహ్లికమాళవదేశములకును, సస్యాధిపతిఫలము పాంచాలవిదర్భదేశములయందును, నీరసాధపతిఫలము మాళవదేశమునకును, మేఘాధిపంఫలము ద్రవిడగౌడదేశములకును, సేనాధిపతిఅర్ఘాధిపతి ధాన్యాధిపతులఫలము సర్వదేశములయందును, వింధ్యపర్వతమునకుదక్షిణమైన మన్యదేశమందు అర్ఘాప్రవేశఫలమును ముఖ్యమైయుండును

పశునాయక ఫలం

పశునాయకస్థానరక్షకుడు బలరాముడగుటచే సర్వదేశములయందు సువృష్టియును, మధ్యదేశమునవిశేషముగ వర్షముకురియును గడ్డిబాగుగా మొలుచును సస్యములువిశేషఫలముగ లభించును

జ్యేష్ఠశుక్లగర్శ|| రాత్రిమృగశిరా ప్రవేశము, బ|| ౧౩|| అర్ద్రాప్రవేశము. వైశాఖకృష్ణ౩ు|| పరియంతరము శుక్రమౌఢ్యము వైశాఖశుక్ల౧౦మం|| మొదలుజేష్ఠశుక్ల౧౩. || వరకు గురుమౌఢ్యముతిరిగి మాఘశుక్ల౧ు|| ప్రారంభమై కృష్ణ౩|| వరకు శుక్రమౌఢ్యము, భాద్రపదశుక్లపూర్ణిమన చంద్రగ్రహణము వరి భాద్రపదకృష్ణ౩౦న సూర్యగ్రహణము, తిరిగి ఫాల్గుణశుక్ల౧౫న రోజున చంద్రగ్రహణము నాలుగుతూములవర్షము తొమ్మిదివీసములపంటలు ఫలించును. చైత్ర బ|| ౧౩ నర్మదాకదీ పుష్కర ప్రవేశము.

శ్రీ శ్రీ శ్రీ

నిజాంరాష్ట్ర పద్మశాలి ద్వితీయ మహాసభ

శ్రీమద్వృష నామసం|| చైత్ర శు|| ౧౨-౧౩ గరలను సరియగు ఏ|| ౫, ౬, ౭ ఖుర్దాదు ఫ. ౧౩౫౦ బుధ గురు, శుక్రవారములలో నిజాం రాష్ట్రపద్మశాలీయులపక్షమున వరంగల్ జిల్లా పద్మశాలి సేవాసంఘమువారిఅనుమతిప్రకారం వరంగల్ జిల్లాలోచేరిన మానుకోట (మహబూబాబాదు)లో యీదిగువకనుపరచినసభలు జరుపబడును ఈసభలలో పద్మశాలికులజుల అభివృద్ధికనుగుణ్యముగ విద్య, ఆర్థిక, నైతిక సాంఘిక విషయములపై తీర్మానములు గావింపబడు . మరియు పద్మశాలీయులకుండవలసిన కష్టములెల్లతొలగించుటకు ప్రభుత్వమువారిని ముఖ్యముగా కోరుచుతీర్మానింపబడును ఇతరగ్రామములనుండి ఉచితభోజనాదిసౌకర్యము లొనరింపబడును

నిజాంరాష్ట్ర పద్మశాలి ద్వితీయ మహాసభ చైత్ర శు ౧౨ బుధవారం ఉదయం ౭ గంటల నుండి ౧౨ గంటలవరకుపగలు ౨ గంటలనుండి సాయంకాలము ౬ గంటలవరకుజరుగును, ఈసభకు హైదరాబాదు వాస్తవ్యులను, పద్మశాలిసంఘప్రముఖులును, వైద్యవిశారద, దక్కను పద్మశాలికేసరి బిరుదాంకితులునగు శ్రీమాన్ వనమాల నారాయణరావుగారు అధ్యక్షతవహింతురు.

మానుకోట తాలూకా పద్మశాలి మహాసభ చైత్ర శు ౧౩ గురువారం పగలు ౨ గంటలనుండి సాయంకాలము ౬ గంటలవరకు జరుగును హైదరాబాదు వాస్తవ్యులు నిజాంరాష్ట్రపద్మశాలియువకసంఘ కార్యదర్శులునగు శ్రీమాన్ జె. అనంతయ్యగారు యీసభప్రారంభోత్సవము జరిపెదరు. మానుకోట వాస్తవ్యులు వైద్యభూషణ, సుధాకర బిరుదాంకితులునగు శ్రీమాన్ కూర్మ వీరయ్యగారు యీసభకుఅధ్యక్షతవహింతురు.

మానుకోట తాలూకా పద్మశాలియువకమహాసభ చైత్ర శు ౧౪ శుక్రవారం ఉదయం ౭ గంటలనుండి ౧౨ గంటలవరకు జరుగును, ఈసభను హైదరాబాదు వాస్తవ్యులు నిజాంరాష్ట్ర పద్మశాలి యువక సంఘాధ్యక్షులగు శ్రీమాన్ యన్. వెంకటస్వామిగారు ప్రారంభింతురు. మానుకోటవాస్తవ్యులును వర్తకప్రముఖులునగు శ్రీమాన్ శ్రీరాం నరసయ్యగారధ్యక్షత వహింతురు

ఇట్లు విన్నవించువిధేయులు.

మిట్టకోల నరసయ్య
కార్యదర్శి, ని. పద్మశాలి మహాసభాహ్వాన సంఘం.

డాక్టరు కూర్మ వీరయ్య
అధ్యక్షుడు, ని. పద్మశాలి మహాసభాహ్వాన సంఘం.

౮ వ పేజి చూడుడు

హిందూవివాహసంస్కరణకు క్రొత్తశాసనము

కేంద్రశాసనసభలో ప్రతిపాదన

ప్రజాభిప్రాయానికై పంపుట

సనాతనులవాదాన్ని మహమ్మదీయసభ్యుడు బలపరచుట

కేంద్రశాసనసభయగు అసెంబ్లీలో హిందువుల సగోత్రవివాహాలు చెల్లునట్లు హిందూధర్మశాసనమును సంస్కరించుటకై ఒకచిత్తుశాసనమును ప్రవేశపెట్టినప్పుడు, సనాతనపక్షమువారు ప్రతిఘటించగా, మహమ్మదీయసభ్యుడొకడు ఆపక్షమును బలపరచుట హైదరాబాదు శాసనసభలో బాల్యవివాహ నిషేధశాసనమును ప్రతిఘటించిన సనాతనులకు మహమ్మదీయసభ్యులు తోడ్పడినసంగతిని తెలియుచున్నది.

క్రొత్తఢిల్లీలో కేంద్రశాసనసభయగు అసెంబ్లీలో మార్చి ౨౧ వతేదీనహిందూవివాహమును సంస్కరించుటకొక క్రొత్తచిత్తుచట్టము ప్రతిపాదించబడెను- హిందూవివాహశాసనమనుసరించి ఒకేగోత్రానికిచెందిన స్త్రీపురుషులువివాహం చేసుకోకూడదు-హిందువులలో శాఖాంతరవివాహాలుపనికిరావు- ఈరెండుచిక్కులను తొలగించుటకై గోవిందదేశముఖుగారు ఒకచిత్తుశాసనము ప్రవేశపెట్టి దానినిసెలెక్టుకమిటీకి పంపవలెనని ప్రతిపాదించిరి చిత్తుశాసనముగురించి దేశముఖుగారు వివరించుచు పైనఏర్పడిన రెండుసమస్యలను సివిల్‌వివాహపద్ధతి నివారించుననిరి కాని అనేకమంది యీసివిలువివాహపద్ధతికి ఒప్పుకొనుటలేదు కాబట్టి యీచిత్తుశాసనము ప్రవేశపెట్టవలసివచ్చినదనిరి- ఈబిల్లులోనిఅంశమును సర్ బి.యన్.రావుగారి అధ్యక్షతక్రింది సమావేశమైఉన్నసంఘానికి తెలియపరచవలెనని దేశముఖుగారుసూచించిరి-

ప్రజాభిప్రాయమును రాబట్టుటకై యత్నించవలెనని ఇండియాప్రభుత్వపు హోం మంత్రి సర్ రెజినాలుమాక్సువెల్‌గారు ప్రతిపాదించిరి ఈచిత్తుశాసనము చాలావివాదగ్రస్తమైనదనియు దానివలన హిందూసంఘంలో గొప్పమార్పులు జరుగుననియు వారవిరికనుక వివాహసంబంధమైన శాసనాలుచేయుటకుముందు ప్రజాభిప్రాయము తెలుసుకొనవలెననిరి. సర్ బి.ఎన్.రావుగారిని పరిశీలించవలసినదనికోరిన అంశాలలో ఈచిత్తుచట్టముకూడాచేర్చుటకు తమకుఅభ్యంతరములేదని హోంమంత్రిచెప్పెను. కానిరావుగారు సమాలోచనలుజరుపుచున్న అంశాలకువర్తించే సూత్రాలు ఈచిత్తుశాసనానికి వర్తించుటలేదనిరి

సేట్‌వైద్యనాథ బిజోరియాగారు చిత్తుచట్టమునుప్రతిఘటించిరి, అటువంటివాటిపై ప్రజాభిప్రాయానికియత్నించి ప్రయోజనంలేదనిరి. ఎందుకంటే అవిధముగా చిత్తుచట్టమునుకూర్చి న్యాయవాది సంఘసభ్యులు మొదలైనవారు ఆలోచింపరేకాని ప్రామాణికులైన హిందూధర్మశాస్త్రవేత్తలు అభిప్రాయాలు తెలుసుకొనుటకు అవకాశంఉండదనిరి. దేశములో హెచ్చుమంది సనాతనధర్మాచారి పరాయణులేననిరి ఇట్టివారికి ప్రాతినిధ్యమువహించిన వారెవ్వరును రావుసంఘంలో లేరని బజోరియాగారుఅనిరి.

హోంమంత్రిగారి ప్రతిపాదనను అనీగారుబలపరచిరి. హిందూధర్మశాస్త్రప్రకారము ఇప్పుడు పెండ్లిసంబంధాలుకుదురుట చాలాకష్టముగాఉన్నదికాబట్టి వివాహపద్ధతులను సంస్కరణచేయుఉద్దేశ్యముచాలా ప్రశంసనీయమైనదనిరి. అనేకఏండ్లనుండివచ్చుచున్న ఆచారమును మార్పచేయదలచుకొన్నప్పుడు. యీ సంస్కరణముగుఱించి ప్రజాభిప్రాయము తెలుసుకొనవలెనుగాని, సభవారుచర్చించుకొని శాసనముకావింపరాదనిరి. శాస్త్రాలయందు అభిమానముగల అధికసంఖ్యాకుల అభిప్రాయాన్ని ముఖ్యంగా తెలుసుకొనవలెనుగాని శాస్త్రాన్ని ధిక్కరించే అల్పసంఖ్యాకులగు విద్యాధికులఅభిప్రాయాలు తెలుసుకున్నంతమాత్రాన తో సరిపోదనిరి,

సనాతనులను బలపరచుట

మౌలానా జాఫరాలీగారు చిత్తుచట్టమును ప్రతిఘటించిరి. "భారతదేశంలో ప్రస్తుతంఅందరికిని మతమును ధిక్కరించవలెనను భావమే కలుగుచున్నది. ఈభావమునుమనము ఎంతత్వరలోప్రతిఘటించిన అంతత్వరగాభారతదేశము నైతికాభివృద్ధిపొందగలదు. దేశంలో హెచ్చుమందిసనాతనధర్మపరులే కానిసంస్కర్తలు కొందరుప్రొగై సనాతనధర్మాన్ని ధిక్కరించుటకు ప్రచారము సాగించుచున్నారు. వీరియత్నాలుఎన్నటికిని సఫలంకావనేనానమ్మకము. మతంమీద నాకు ఎంతగౌరవమున్నది. ఇతరులమతధర్మాలనుకూడా నేనుమన్నించువాడనుకాబట్టి యీ చిత్తుచట్టమును ప్రతిఘటిస్తున్నానని మౌలానా జాఫర్ అలీగారనిరి.

దేశముఖుగారు తుదిసమాధానమిస్తూగోత్రాలుమొదలయిన ఎన్నోచిక్కులు అడ్డువస్తున్నందువలన హిందువులు, వారికుమార్తెలకు పెండ్లిండ్లు చేయుటమే చాలాకష్టముగున్నదనిరి "గోత్రం" అనేపదానికి అనేక అర్థాలుచేసినారు. కాని ఒకేగోత్రంలోని స్త్రీపురుషులకు వివాహంకావలెననునిర్బంధంలేదనిరి.

అంతట ఈబిల్లునుప్రజాభిప్రాయానికి పంపుటకు సభవారుఆమోదించిరి.

పిల్లల లివరు, ప్లీహముల జబ్బులు

మలబద్ధకములేక ఎక్కువగావిరోచనములగుటవలన, వాంతులు. మలము బురదరంగుగాను, గట్టిగాను లేక తెల్లగాను, కొన్నిసమయములందు



చెడ్డవాసనగాను, జీర్ణశక్తిలేకపోవుట, కడుపుకొంచెముపెద్దదగుట మొదలగునవి పసిపిల్లలకు లివరు, ప్లీహము జబ్బులువచ్చినటుల తెలుపుచిహ్నములతో అందువలన పిల్లలు చిరాకుగా, నిరుత్సాహముగా నుందురు మొగము నేలకువైచి పొట్టనుచల్లని ప్రదేశమునకు తాకించి యుంచవలయునని ఆశించుచుందురు. పిల్లలమూత్రమును ఎండనిచ్చినచో ఆప్రదేశమున తెల్లటిమచ్చలుకనబడును. పిల్లలు చిక్కిపోవుట కారంభింతురు.

ఈవ్యాధి ముదిరినతర్వాత లివరుగట్టిగానగుట, లివరుఉన్నప్రదేశమందు నొప్పి, కామిలారోగము [కన్నులు చర్మము, మూత్రము పచ్చగాయున్న) పొట్టలోనీరుపాదుకొనుట, పొట్టపెద్దదగుట, కడుపునందలినరములు ఉబ్బుటయున్నా, కాళ్లునాచుట. మొగముచేతులు చూపుటయు మొదలగులక్షణములు కనబడును.

హిందూదేశమునందలి వైద్యులు "జమ్నాస్ లివర్ క్యూర్" మాత్రమేచిన్నపిల్లయొక్క లివరు ప్లీహజబ్బులను సంపూర్ణముగా నయముచేయునని ఒప్పుకొన్నారు. జమ్నాలివర్ క్యూరును సక్రమముగా ఉపయోగించుటవలన వైద్య సహాయము సరిగా పొందని వేలమందిపిల్లలు మృత్యువునుండి సంరక్షింపబడినారు.

సలహాపొందుటకు
8, కాసై స్ట్రీటు, మైలాపూరు,
ఉ, 8 మొదలు 11 గం. వరకు సా. 3_5
గంటలవరకు (ప్రతిరోజు).
173, మిన్టు బజారు, మద్రాసు.
సాయి త్రము 5 మొదలు 6 గంటలవరకు.
(ఆదివారములలో)
99, పెద్దబజారు, ట్రిప్లికేన్,
6_15-7 వరకు (బుధవారము ఆదివారములందు)
వివరములకు వ్రాసికనుగొనగలరు.
జమ్నా వెంకటరమణయ్య అండ్ సన్సు,
8, సాలాయి బజారు.
మైలాపూరు మద్రాసు.



అస్పృశ్యతా నివారణ

హిందూమతము నాదినుండియు అపరిమిత సంఖ్యాకమైనెగడియుండి మిగులయున్నతత్వముచే ప్రకాశించిన ఈమతము క్రమక్రమముగా క్షీణదశనుఅనుసరించుచు మిగులదుస్థితి జెందుచున్నది. ఈమతమునకగల హరిజనులు ఇతరేతరవర్ణస్థులు అత్యధిక సంఖ్యాకులు ఈమతమునువిసర్జించి అన్యమతములవలంబించి మిగులఉన్నతత్వము గాంచుచున్నారు.

హరిజనులు తమ ఉగ్రవర్ణములవారు సరియగు సమంజసగౌరవము లేదనుకారణమునఅన్యమతము అస్వీకరించుచున్నారు. ఇట్లువేలకొలది హరిజనులు ఇతరమతములలో చేరుటవలన హిందూసంఘము క్రమముగ క్షీణదశపొందుచున్నది ఈవిషయము పర్యాలోచించినచో అస్పృశ్యతయేకారణముగ హరిజనులుమతాంతరులగుచున్నారు, మరియు గ్రామములలో నితరమతమున్వీకరించు వారిసంఖ్య యతిస్వల్పము, సాధారణముగా మతాంతరులగువారు నాగరులే, ఇతరమతప్రచారకులు అర్థికాద్యనేకాకర్షణములచే. ఘోరదారిద్ర్యాంధకారము నమునిగియున్న హరిజనులను తమతమమతములు అభివృద్ధిగావలయునను యభిలాషచేత మతములలో చేర్చుకొనుచున్నారు తుదకువీరిప్రయోజనముల నుద్దేశించి కనుకనిమునకేయుచున్నారో సరిగా ఆయాప్రయోజనములబొందనేరక హరిజనులు విలపించుచున్నారు ఇట్లుహరిజనులేకాక ఇతరేతరవర్ణస్థులును చేరుచున్నారు, కాని యస్పృశ్యతా కారణమున నితరమతముల స్వీకరించువారు అత్యధికసంఖ్యాకులు హరిజనులే, కానివారలకువలయునది కడుపునిండభోజనము కట్టుకొనుటకు వస్త్రవిహీనులై మిగులదయనీయపరిస్థితులచే కొందరు మతాంతరులగుచున్నారు కేవలము అస్పృశ్యతాకారణముధరింపలేక మతాంతరులగువారు నూటికొకరే యుందురు, ఆ హరిజనులుగూడ ఇతరసంఘప్రముఖులదివ్యబోధాస్ఫూర్త్యాస్వాదనమువలననే యట్లు చేయుచున్నారు. అస్పృశ్యతచే హరిజనులు గ్రామములలోని నూతులు చెరువుల నీటివసతియున్నను సౌకర్యములులేక చిక్కుపడుచున్నమాట వాస్తవమేయని సర్వత్ర తెలియునే తెలుసును అందుచేతనే వారన్యమతావలంబులగుటసహజమైయున్నది కానిఇప్పుడువారికి ఆయావిధములయిన ప్రత్యేక సౌకర్యములుగలుగజేయుటకే కార్యముగలకొందరుధనికులు, అయ్యదివనవారు బావికొనివాటిని నక్కగానిర్వర్తించుచున్నారు.

కాలమువనుసరించిన రైలు మోటార్లవల్ల పోసీయంత్రములవలను వైద్యశాలలవల్లను ఈరీతి మొదలుగాగల మానుషోపయోగములగు సాధనములచే అస్పృశ్యతా నిర్మూలించివదనియే నూహింపవలయును, కనుక వెంటనేమనమెల్లరము ఏకమై ఈయస్పృశ్యతా నిర్మూలింపవలయునని దైవముతో ఏకకంఠస్థత మొనర్పవలయును.

ఈసంఘప్రముఖులును విద్యావంతులను ధనికులను అవిద్యయనుగాఢాంధకారమున మునిగియున్న హరిజనోద్ధారణముగావించి సాగరసమానమైన ఈహిందూమతమును ప్రబలపరచుటకు పాటుపడవలయును హీనదశజెందిన హిందూమతము ఎల్లగుఏకమైనయెడల వృద్ధిబొందగలదని నాయభిప్రాయము.

యం. వీరభద్రయ్య
సంస్థాన్ గోపాల్‌పేట.

మధిర స్టేషనులో దొంగతనము

మధిర, మార్చి౨౦

మధిరరయిల్వేస్టేషనులో యీరోజు ఉదయమున ఎక్స్‌ప్రెస్‌లో నేను గడకపాడుకొవ్వురస్తును. గడిపురిగురవ్వయ్యగారును టిక్కెట్లు బెజవాడ. కొండపల్లికితీసుకొని రయిలురాగానే రయిలు ఎక్కితిమి రయిలు ఎక్కుటలో జనసమ్మర్దములో మాయిద్దరిజేబులలోగలమణీపర్సులను దొంగిలింపబడెను వాటిలో ఒకదానిలో ౧౦రూ౬౦.౦ నున్నూ రెండవదానిలో ౧౨రూ౦ నున్నూయుండెను పోలీసుకురిపోర్టుజేయబడెను ప్రజలజాగ్రత్తకొరకును మధిరరయిల్వేస్టేషనులో ప్రయాణీకులు జాగ్రత వహించుటకు ప్రతికాముఖమున వెల్లడింపజేయుచున్నది, ఇట్టిదుండగులను పోలీసువారు జాగ్రత్త తీసుకొని దండించెదరని కోరుచున్నాను

ఇట్లు
వట్టికొండ రామకోటయ్య,
అల్లీనగరం.

ప్లేగు

బీదరుజిల్లాలో నీలంగతాలూకాలో హద్వల్లిగ్రామంలో ప్లేగు లేచుటవల్ల అతాలూకాయంతయు ప్లేగుదూషితమని అధికారులు ప్రకటించినారు.

సంవత్సరము చందా
[illegible]
ప్రతికాపీకి
పాఠశాలలకు [illegible]

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches the masses In the Dominions
Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 **Hyderabad-Dn** **Thursday 27 th March 1941** *Number 89*

జాతీయ సప్తాహోత్సవాలు

ఉపవాసంద్వారా ఆత్మశుద్ధి, నిర్మాణ కార్యములద్వారా ప్రజాప్రబోధం

జాతీయాభిమానులకు గాంధిమహాత్ముని విజ్ఞప్తి

వర్ధాగంజ్, మార్చి ౨౫

ఏప్రిలు ౬ తేదీనుండి ౧౩ తేదీవరకూ జరుగబడనున్న "జాతీయవారమును గూర్చి" గాంధిమహాత్ముడు గావించిన ఒక ప్రకటనలో ఇట్లున్నది

[illegible]

ఆంధ్రా యూనివర్సిటీ మెడికల్ డిగ్రీలు

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వారి ఆమోదము

[illegible]

సత్యాగ్రహులను దిగంబరులనుగ చేసికొట్టుట

కాంగ్రెసు సత్యాగ్రహవిశేషాలు

[illegible]

గాంధిమహాత్మునితో మైసూరు కాంగ్రెసు నాయకుల సంభాషణ

వర్ధాగంజ్, మార్చి ౨౫

[illegible]

బెంగాల్ రాష్ట్రపు వేర్వేరు పార్టీలనాయకులసభ

గవర్నరుగారి అధ్యక్షత క్రింద సాంఘిక పరిస్థితి చర్చ

కలకత్తా, మార్చి ౨౫

[illegible]

భారతదేశ సైన్యంతో పనిచేయు సివిలియన్లకు జీతాలఆలస్యం

(బ్రిటిషు పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు)

లండను మార్చి ౨౫

[illegible]

ప్రకటన

[illegible]

వరిశోధక
మదద్ గారినాజం

జ్వరపు ఆహారమువిషయమై విచర్య

[illegible]

పండరిపురములో ఏప్రిల్ 1941

చైత్రోత్సవమునకు తగ్గింపు చార్జీలు

1941 ఏప్రిల్ 2వ తేదినుండి 8వ తేదివరకు (రెండురోజులు కలుపుకొని) [illegible] యన్ రైల్వేలోని లాతూర్ రోడ్డుద్వారను. బి. యల్. రైల్వేలోనిలాతూరుద్వారాను పండరిపురమునకు ఈ రైల్వేలోని క్రిందిస్టేషన్ల ద్వారా రైలుబస్సులతగ్గింపు రిటర్న టిక్కెట్లుయివ్వబడును.

మహమ్మదాబాద్-బీదర్, ఫాల్కి, ఉద్గిర్ (నైజాం) కాలెపూర్, జాల్నా, పర్లి వైద్యనాథ్, గంగాఖేడ్. పర్భని, పెడ్గాం, మాన్వత్ రోడ్, సెలు, జాల్నా, పూర్నా. బస్మత్‌నగర్, బోల్దా. హింగోలి,(దక్కన్) నాందేడ్, చోండి, పర్భార్, ధర్మా ముఖేడ్, పాళగాం, హెరే కమలానగర్, బాసర్, ధర్మాబాద్, కర్ఖేలి, కలమ్నూరి రోడ్, జహీరాబాద్, ఘటనందూర్, దోండి, సింగవపూర్, వార్ధగాం, కల్గుపూర్ వచ్చునపుడును పోవునపుడును. గంగాఖేడ్ పర్లివైద్యనాథ్ కార్సిటోగ, అవద్ధ ప్రయాణము నాపుకొనవచ్చును.

టిక్కెట్లు తిరుగుప్రయాణముకు 14వ తేది 1941 తేది అర్ధరాత్రిలోగాపూర్తి చేయుటకు ఉపయోగించును.

రేట్లలో తగ్గింపుల వివరములు వగైరాలు మీకుదగ్గరిస్టేషన్ మాస్టరునుండిగాని చేదా యీక్రిందివారికివ్రాసి గాని తెలుసుకొనవచ్చును.

చీఫ్ కమర్షియల్ మేనేజర్
ని. స్టే. రైల్వే
సికింద్రాబాదు

Printed and Published by, G Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn. Editor S Prathapa Reddy B. A B.L